www.quicktodaynews.com

# క్విక్ టుడే

QUICK TODAY DAILY

తెలుగు దిన పత్రిక

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

క్విక్ టుడే తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 146 | శుక్రవారం, ఫిబ్రవరి 16 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## ఇది ప్రజాప్రభుత్వం..



- ప్రజలకు సేవచేయడమే మా లక్ష్యం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వివరాలు 2లో

## తండాల్లో బీటీ రోడ్లు నిర్మిస్తాం

- తండాల్లో , గూడెంలాల్లో పాఠశాలలను ప్రారంభిస్తాం
- సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రూ.2 కోట్లు
- ఉన్నతమైన ఉద్యోగాలు పొందుతున్న బంజారాలు
- బంజారాలను ఎస్టీల్లో ఇందిరా గాంధీ చేర్చారు
- సేవాలాల్ జయంతి ఉత్సవాలల్లో సీఎం రేవంత్ రెడ్డి



వివరాలు 2లో

## ఎలక్టోరల్ బాండ్స్ రాజ్యాంగ విరుద్ధం



- విరాళాలు ఇవ్వటం క్విడ్ ప్రోకోతో సమానం
- విరాళాల వివరాలను, దాతల పేర్లను వెల్లడించాల్సిందే
- దాతల పేర్లు రహస్యంగా ఉంచటం తగదు
- ఎలక్షన్ బాండ్ల పేరుతో దొంగాటకు సుప్రీం చెక్

రాజకీయ పార్టీలకు ఎలక్షన్ బాండ్ల పేరుతో విరాళాలు ఇవ్వటం క్విడ్ ప్రోకో కిందకే వస్తుందని సుప్రీం కోర్టు సంచలన తీర్పునిచ్చింది.

వివరాలు 2లో



ఎలక్షన్లలో వాలంటీర్లకు విధులు

## అప్పగించొద్దు

కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

వివరాలు 2లో




- మేడారం జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు
- అన్ని విధాల ఏర్పాట్లు చేసిన అధికారులు
- ప్లాస్టిక్ రహితంగా జాతర నిర్వహించాలి
- మంత్రి దనసరి అనసూయ ( సీతక్క )
- వన దేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క
- పాల్గొన్న మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీ
- మేడారం ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రమాణస్వీకారం

**మేడారం,ఫిబ్రవరి14 క్విక్ టుడే :** మేడారం లో నూతనంగా ఏర్పాటైన మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడారం జాతర కు వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చేసిందని గత నెలరోజులుగా భక్తులు లక్షలాదిగా తల్లులను దర్శించుకోవడానికి వస్తున్నారని జాతర సమీపిస్తున్న నేపథ్యంలో మా అధికారులు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నారని నూతన కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లు అందరినీ సమన్వయము చేసుకొని జాతర విజయవంతం చేయాలి అని చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఆర్రెం లచ్చు పటేల్ తో పాటు డైరెక్టర్లకు రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క శుభా కాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధ బోయిన జగ్గారావు తో పాటు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మరోవైపు గురువారం మేడారంలోని హరిత హెూటల్ సమావేశం మందిరంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యం లో పారిశుధ్య నిర్వహణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అనసూయ సీతక్క, పంచాయతి రాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా

## వెనక్కి తగ్గని రైతులు..

సరిహద్దుల్లో భారీగా మోహరించిన బలగాలు



వివరాలు 2లో



## పెద్దలకు నమస్కారాలు, పిల్లలకు ప్రేమాభినందనలు

రాయ్‌బరేలీతో మా కుటుంబ బంధాన్ని మాటల్లో చెప్పలేను మీరంతా నన్ను మీ మనిషిగా అక్కున చేర్చుకున్నారు రాయబరేలీ వాసులకు సోనియా గాంధీ లేఖ

వివరాలు 2లో

## ఆర్టీసీ బస్సుల్లో విపరీతంగా పెరిగిన రద్దీ

మహాలక్ష్మి పథకంతో కిక్కిరిసిపోతున్న బస్సులు

టీఎస్ ఆర్టీసీలో మెట్రో తరహా సీట్లకు కసరత్తు



**హైదరాబాద్, క్విక్ టుడే :** తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకంతో బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. తెలంగాణలో గతంలో రోజూ 11 లక్షల మంది బస్సుల్లో ప్రయాణించేవారు. ప్రస్తుతం ఈ సంఖ్య దాదాపు రెండింతలైంది. 18-20 లక్షల మంది రోజు తెలంగాణలోని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో రద్దీ చాలా ఎక్కువగా ఉంటోంది. ఆసమయంలో ఉద్యోగుల, విద్యార్థులు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. సోమ, బుధవారం మరింత రద్దీ ఉంటోందని గణాంకలు చెబుతున్నాయి. ఈ పరిస్థితుల్లో బస్సు నిండా సీట్లుంటే ఎక్కువ మంది ప్రయాణించడానికి అవకాశం ఉండటంలేదు.

మిగతా 2లో...

## త్వరలోనే గ్రూప్-1 పరీక్ష

- యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీ
- విద్యావ్యవస్థకు కొత్త రూపురేఖలు తీసుకొస్తాం
- పదేళ్లు నిరుద్యోగుల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- గురుకుల ఉపాధ్యాయ నియామక పత్రాల అందజేత



వివరాలు 2లో



## ముగిసిన రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ గడువు

**హైదరాబాద్, క్విక్ టుడే :** రాజ్యసభ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసింది. .. ఆంధ్రప్రదేశ్‌లోని మూడు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది.. అయితే, ఏపీలోని రాజ్యసభ ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయి.. మూడు సీట్లకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నుంచి ముగ్గురు

మిగతా 2లో...

చాపకింద నీరులాగా

## విస్తరిస్తున్న డ్రగ్స్

యువతలో పెరిగిన మాదకద్రవ్య వినియోగం

వివరాలు 2లో




మోడీ చొరవతోనే

## కొమురవెల్లికి రైల్వేస్టేషన్

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

కొమురవెల్లి మల్లన్న రైల్వే స్టేషన్ కు శంకుస్థాపన

వివరాలు 2లో

# ఇది ప్రజాప్రభుత్వం.. ప్రజలకు సేవచేయడమే మా లక్ష్యం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్,ఫిబ్రవరి14:** తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు తొలగించేదుకు బడ్జెట్ ద్వారా కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని.. ప్రజలకు సేవచేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సామాజిక సమానత్వంలో భాగంగా బడ్జెట్‌లో కేటాయింపు చేశామని ఆయన తెలిపారు. గతంలో ఏటా బడ్జెట్‌ను 20 శాతం పెంచుకుంటూ పోయారన్నారు.గత ప్రభుత్వం రాజస్థాన్‌లో బడ్జెట్ కంటే అధికంగా ఖర్చు పెట్టారని ఆయన తెలిపారు. రాజస్థాన్‌లో రూ.2.5 లక్షల కోట్లు బడ్జెట్ పెడితే గత ప్రభుత్వం రూ.2.9 లక్షల కోట్లు ఖర్చు పెట్టారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గతంలో మాదిరిగా 20 శాతం అధికంగా బడ్జెట్ పెడితే ప్రమాదంగా మారుతుందన్నారు. రాష్ట్రంపై ప్రస్తుతం మొత్తం రూ. 7.11 లక్షల కోట్ల అప్పుల భారం ఉందన్నారు. సింగరేణిలో కారుణ్య నియామకాలు పూర్తి చేస్తామని భట్టివిక్రమార్క హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా 16 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం పూర్తిగా అభద్దాలతో బడ్జెట్ ను ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే బతుకులు బాగుపడతాయని ప్రజలు భావించారని భట్టివిక్రమార్క అన్నారు. కానీ గత పాలకులు హామీలు అమలు చేయకపోవడం వల్ల అలాగే ఉండిపోవాల్సి వచ్చిందన్నారు.

# వెనక్కి తగ్గని రైతులు.. సరిహద్దుల్లో భారీగా మోహరించిన బలగాలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14:** పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయాలని కోరుతూ ఛలో ఢిల్లీ పేరుతో ఆందోళన చేపట్టిన రైతులు వెనక్కి తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రంలో మూడో విడత రైతులతో చర్చలు జరుపనుంది. చండీగఢ్‌లో సాయంత్రం ఐదు గంటలకు రైతు సంఘాల నేతలతో కేంద్రమంత్రులు అర్జున్ ముండా, పీయూష్ గోయల్, నిత్యానంద రాయ్ చర్చలు జరుపనున్నారు. మరోవైపు.. కొందరు రైతులు పంజాబ్‌లో రైల్ రోకో చేపట్టారు. పట్టాలపై కూర్చుని రైళ్లను దిగ్బంధించారు. దీంతో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఛలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా రైతులు మూడు రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో దేశ రాజధాని ఢిల్లీకి చేరుకునేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. పంజాబ్, హర్యానా సరిహద్దులోని శంభు వద్ద వేల మంది మోహరించారు. పంజాబ్‌లోని పలు ప్రాంతాల నుంచి అక్కడికి రైతులు భారీగా చేరుకుంటున్నారు. జాతీయ రహదారి అంతా ట్రాక్టర్లతో నిండిపోయింది. హర్యానాలోని జింద్ జిల్లా దాతా సింగ్‌వాలా ఖనౌరీ సరిహద్దు వద్ద కూడా రైతులు భారీగా మోహరించి ఉన్నారు. రెండు చోట్లా బారికేడ్లను, ముళ్ల కంచెలను ఏర్పాటు చేశారు. పంజాబ్, హర్యానా సరిహద్దులతో పాటు ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. భారీగా బలగాలను మోహరించారు. డ్రోన్లతో ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. రైతుల నిరసనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. హర్యానా నుంచి నగరంలోకి ప్రవేశించే మార్గంలో పెద్ద ఎత్తున సిమెంటు బారికేడ్లను ఏర్పాటు చేశారు. కొన్ని మార్గాల్లో వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. 144 సెక్షన్ అమలుతోపాటు రోడ్లపై పెద్ద ఎత్తున బారికేడ్లు ఏర్పాటు చేయడంతో వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

# ఆర్టీసీ బస్సుల్లో విపరీతంగా పెరిగిన రద్దీ

ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టింది. బస్సుల్లోని కొన్ని సీట్లు తొలగించాలని భావిస్తోంది. దీంతో మరింత మంది ప్రయాణం చేసే అవకాశం ఉంటుందని యోచిస్తోంది. బస్సు మధ్యలో ఉన్న ఆరు సీట్లు తొలగించి మెట్రో రైలు మాదిరి సీటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని చూస్తున్నారు. అప్పుడు నిలబడి కూడా ఎక్కువ మంది ప్రయాణించడానికి వెసులుబాటుగా ఉంటుందని యోచిస్తున్నారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా కొన్ని రూట్స్‌లో బస్సుల సీటింగ్ మార్చింది. సిటీ బస్సుల్లో ప్రస్తుతం 44 సీట్లున్నాయి. 63 మంది ప్రయాణిస్తే 100 శాతం ఆక్యుపెన్సీ వచ్చేది. మహాలక్ష్మి అమలు తర్వాత మహిళా ప్రయాణికులు బాగా పెరిగారు. కండక్టర్ టికెట్లు జారీ చేయడం కూడా కష్టంగా ఉంది. ఈ సమస్యలకు పరిష్కారం సీటింగ్ వ్యవస్థను మార్చడమేనని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. ఆరు సీట్లు తొలగిస్తే.. బస్సుకు ఇరువైపులా మెట్రో మాదిరి 5 సీట్ల చొప్పున ఏర్పాటు చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఇలా 10 సీట్లు ఏర్పాటు చేస్తే గతంతో పోలిస్తే రెండు సీట్లు తగ్గుతాయన్నారు. రద్దీ ఎక్కువున్న మార్గాల్లో కొన్ని బస్సులకు సీటింగ్ వ్యవస్థ మార్చామని ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ వెంకటేశ్వర్లు చెప్పారు.

# ఎలక్టోరల్ బాండ్స్ రాజ్యాంగ విరుద్ధం

## ఎలక్షన్ బాండ్ల పేరుతో దొంగాటకు సుప్రీం చెక్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14:** రాజకీయ పార్టీలకు ఎలక్షన్ బాండ్ల పేరుతో విరాళాలు ఇవ్వటం క్విడ్ ప్రోకో కిందకే వస్తుందని సుప్రీం కోర్టు కాసేపటి క్రితం సంచలన తీర్పునిచ్చింది. సదరు విరాళాలు ఇచ్చిన దాతల పేర్లు రహస్యంగా ఉంచటం తగదని, 2019 నుంచి వచ్చిన ఆ విరాళాల వివరాలను, దాతల పేర్లను వెల్లడించాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఎలక్షన్ బాండ్లమీద దేశవ్యాప్తంగా మారోసారి చర్చ జరుగుతుతోంది. ఇంతకీ ఈ బాండ్లు ఏమిటి? వీటి నేపథ్యమేమిటో ఓసారి అవలోకిద్దాం. ఎన్నికల సంస్కరణల్లో భాగంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల బాండ్లను తీసుకొచ్చింది. 2017 ఆర్థిక బిల్లు ద్వారా ఎలక్టోరల్ బాండ్లను ప్రవేశపెట్టారు. 2018లో ఇవి అమల్లోకి వచ్చాయి. నల్లధనం, అవినీతిని అరికట్టేందుకు.. రాజకీయ పార్టీలకు విరాళాల విషయంలో పారదర్శకత తీసుకొచ్చేందుకు వీటిని తీసుకొచ్చామని అప్పట్లో చెప్పింది.బ్యాంక్ ద్వారా జారీ అయ్యే ఈ వడ్డీరహిత ఎన్నికల బాండ్లను డోనర్(దాత) కొనుగోలు చేస్తారు. చెక్కు లేదా డిజిటల్ పేమెంట్ ద్వారా ఇది జరుగుతుంది. విరాళాలిచ్చేవారి రక్షణ కోసమే ఇది. ఈ గోప్యత పాటించకుంటే.. ప్రధానంగా డోనర్లు వాణిజ్యవేత్తలైన పక్షంలో రాజకీయ వివాదాలు చుట్టుముట్టే ప్రమాదం ఉంది. ఆ బాండ్లను తనకు నచ్చిన పార్టీకి డోనర్ విరాళంగా అందజేస్తారు. ఎన్నికల సంఘంలో నమోదైన రాజకీయ పార్టీలు ఆ బాండ్లను 15 రోజుల్లోగా నగదుగా మార్చుకుని తీరాలి.రాజకీయ పార్టీలకు గతంలో దొడ్డిదోవ పద్ధతుల్లో విరాళాలు అందేవి. ఇది అవినీతి, నల్లధనానికి దారి తీస్తుందనే వాదన మొదలైంది. ఇందుకు ప్రత్యామ్నాయంగా ఎన్నికల బాండ్లు వచ్చాయి. అయితే ఈ పథకంలో కొన్ని నిబంధనలను గమనిస్తే.. పారదర్శకత నీటిమూటలాగే కనిపిస్తుంది. నగదు మూలాల గురించి డోనర్(వ్యక్తి/సంస్థ) వెల్లడించాల్సిన అవసరం లేదనేది ఓ నిబంధన. రాజకీయ పార్టీలు కూడా ఆ విరాళాలు ఎక్కడ నుంచి వచ్చాయో చెప్పాల్సిన అవసరం లేదు. ఇలా కొనుగోలు చేసిన బాండ్లను డోనర్లు ఏ రాజకీయ పార్టీకి అందజేశారన్నవిషయం వారు వెల్లడిస్తే తప్ప బయట ప్రపంచానికి తెలియదు.తమ లాభనష్టాల నివేదికలో కంపెనీలు ఈ ఎన్నికల బాండ్లను చూపించనక్కర్లేదు. పైగా కార్పొరేట్ విరాళాలు 7.5% మించరాదన్న సూత్రం ఈ బాండ్ల విషయంలో వర్తించదు. అలాగే కంపెనీలు ఏవైనా 3 ఏళ్లుగా మనుగడలో ఉంటే.. రాజకీయ పార్టీలకు విరాళాలు అందజేసేందుకు అర్హత ఉన్నట్టే. డొల్ల కంపెనీలకు ఊతమిచ్చేందుకు ఇది పరోక్షంగా దోహదపడుతుందనేది సుస్పష్టం. నల్లధన ప్రవాహానికి ఇదో రాచమార్గంగా మారిందనేది అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) వాదన. ఎన్నికల బాండ్లను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో ఏడీఆర్ 2017లో పిటిషన్ వేసింది.

# తండాల్లో బీటీ రోడ్లు నిర్మిస్తాం

## సేవాలాల్ జయంతి ఉత్సవాలల్లో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి14:** హైదరాబాద్ లో సేవాలాల్ జయంతి ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సేవాలాల్ విగ్రహానికి పూలమాలల వేశారు. ఆయనకు నివాళులు అర్పించారు. బంజారాలను ఎస్టీల్లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ చేర్చారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందువల్లే సివిల్ సర్వీసుసహా అనేక ఉన్నతమైన ఉద్యోగాలు పొందారని తెలిపారు. ఆదివాసీలు తెలంగాణలో ఉద్యమంలో చురగ్గా పాల్గొన్నారు. సీతక్కకు మంత్రి పదవి ఇచ్చి గౌరవించామని చెప్పారు. సంత్ సేవాలాల్ జయంతి రోజు ఆప్షనల్ హాలీడే ఇచ్చామన్నారు.సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రూ. 2 కోట్లు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తండాల్లో సింగిల్ టీచర్ పాఠశాలలను మూసివేసిందని విమర్శించారు. అన్ని తండాల్లో , గూడెలాల్లో పాఠశాలలను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అన్ని తండాల్లో బీటీ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్. నాగరిక సమాజానికి దూరంగా అటవీ ప్రాంతాల్లో జీవిస్తున్న గిరిజనులకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు. బంజారాల ఆలోచన, జీవన విధానంలో మార్పులు తీసుకొచ్చారాయన. సాంఘిక సమానత్వం కావాలని ఆకాంక్షించారు. బంజారాలు ఆర్థికంగా ఎదగాలని కోరుకున్నారు. కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలోని గడ్డమాంగలూరు గ్రామానికి చెందిన రామావత్ భీమా నాయక్, ధర్మిణి దంపతుల తొలిసంతానం సంత్ సేవాలాల్ మహరాజ్. ఆయన 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా గుత్తి బళ్లారిలోని గుత్తి రాంజీనాయక్ తండాలో జన్మించారు. సేవాలాల్ చిన్నతనం నుంచి భక్తి భవాలు కలిగి ఉన్నారు. గిరిజనులను ఏకం చేసేందుకు జాతి సన్మార్గంలో పయనించేలా ఆధ్యాత్మిక ప్రచారం నిర్వహించారు. సేవాలాల్ మహరాజ్ మహిమలను నవాబ్ ఉస్మాన్ పాషా నమ్మారట. అందుకే హైదరాబాద్ లో కొంత ప్రాంతాన్ని ఇచ్చారని అంటారు. అదే నేటి బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ అని చెబుతుంటారు. అలా బోధనలు చేస్తూ సేవాలాల్ మహరాజ్ మహారాష్ట్రలోని రాయగాడ్ జిల్లాలో సమాధి అయ్యారు. సేవాలాల్ మహరాజ్ సమాధి రాయగాడ్ బంజారాల పుణ్యక్షేత్రంగా పేరుపొందింది. ఈ ప్రాంతాన్ని పౌరఘడ్, సేవాఘడ్‌గా పిలుస్తారు. ప్రతి తండాలో తప్పనిసరిగా సేవాలాల్ మహరాజ్ మందిరాన్ని నిర్మించికున్నారు. ఆ మహనీయుడు చూపిన మార్గంలో గిరిజనులు పయనిస్తున్నారు.

# మేడారం జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

మంత్రి మాట్లాడుతూ ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జాతర సమయం దగ్గర పడుతున్న తరుణంలో భక్తుల తాకిడి రోజురోజుకి పెరుగుతుంది కాబట్టి అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు.భక్తులకు ముఖ్యంగా నిరంతరం త్రాగు నీరు అందిచలని అన్నారు.జాతర లో జాతర ముగిసిన అనంతరం కూడా ముమ్మరంగా పారిశుధ్య పనులు కొనసాగించాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన పంచాయతీరాజ్ కమిషనర్ మాట్లాడుతూ జాతరలో విధులు నిర్వర్తించే అధికారులు చిత్త శుద్ధి తో సమన్వయంతో సేవలు అందించాలని జాతరలో ముఖ్యంగా గద్దెల ప్రాంగణంలో బెల్లం కొబ్బరికాయలు శుభ్రం చేయాలని అలాగే జంపన్న వాగు సమీపం లో భక్తుల తలనీలాలు కూడా శుభ్రం చేయాలని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది మిషనరీ యంత్రాల ద్వారా నిరంతరం విధులు నిర్వహించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ జిల్లాల నుంచి జాతర విధులుకు వచ్చే ఉద్యోగులు తప్పనిసరిగా 19 తేదీన సంబంధిత జోనల్ అధికారులకు రిపోర్ట్ చేయాలి అని అన్నారు.జాతర లో పారిశుధ్య పనులు చేయడం కోసం 10 సెక్టార్లు, 60 సబ్ సెక్టార్స్ గా విభజించడం జరిగింది అని డి పి ఓ, డి ఎల్ పి ఓ ల ఆధ్వర్యం లో పారిశుధ్య పనులు జరుగుతాయని ఫీల్డ్ లో ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి శ్రీజ మాట్లాడుతూ అధికారులకు కేటాయించిన జోన్ లలో విధులు నిర్వహించాలని ప్రతి జోన్ కు ఎం పి ఓ స్థాయి అధికారి నీ కేటాయించడం జరిగింది అని జాతర సమయంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరిష్ , డి పి ఓ లు , డి ఎల్ పి ఓ, వివిధ జిల్లాల జోనల్ అధికారులు పాల్గొన్నారు.

# త్వరలోనే గ్రూప్-1 పరీక్ష

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి14:** త్వరలోనే గ్రూప్-1 పరీక్షను నిర్వహించబోతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినిరుద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గురుకుల ఉపాధ్యాయ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగ నియామకాల విషయంలో పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వహించిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఇప్పుడు వాళ్ల ఉద్యోగాలు ఊడగొట్టగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. 30 లక్షల మంది నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీలో కూడా నియామకాలు చేపట్టాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుంటే.. మామా అల్లుళ్లు (కేసీఆర్, హరీశ్‌రావు) మమ్మల్ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారని చెప్పుకొచ్చారు. నువ్వు రాజీనామా చెయ్ తాను చేసి చూపిస్తానంటూ హరీశ్‌రావు అంటున్నారన్నారు. హరీష్ రావును చూస్తుంటే మరో ఔరంగజేబులా కనిపిస్తున్నారని.. అధికారం కోసం సొంత వాళ్లపైనే కర్కశంగా ప్రవర్తించిన చరిత్ర ఔరంగజేబుదని గుర్తుచేశారు.

# ఎలక్షన్లలో వాలంటీర్లకు విధులు అప్పగించొద్దు

## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14:** వాలంటీర్ల విధులపై స్పష్టత ఇచ్చింది కేంద్ర ఎన్నికల సంఘం. వచ్చే ఎలక్షన్లలో వీరికి విధులు అప్పగించవద్దని చెప్పింది సీఈసీ. సచివాలయ సిబ్బందికి కేవలం ఇంకు పూసే పనే అప్పజెప్పాలంది. ఎన్నికలు వచ్చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా పార్లమెంటుకు.. ఏపీతోపాటు కొన్ని రాష్ట్రాలకు అసెంబ్లీకీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఏపీలో ఈ అసెంబ్లీ వార్ వాడివేడిగా జరగబోతుందన్నది అందరికీ తెలుసు. ఇప్పటికే అధికార, విపక్షాల మధ్య వెర్బల్ వార్ నడుస్తోంది. బోగస్ ఓట్లతోపాటు.. చాలా అంశాల్లో ఒకరిపై ఒకరు సెంట్రల్ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సీఈసీ కీలక ఆదేశాలు జారీచేసింది. ఏపీలో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లకు ఎన్నికల విధులపై స్పష్టత ఇచ్చింది ఎన్నికల సంఘం. ఈ ఆదేశాలను ఏపీ సీఈవో మీనా.. కలెక్టర్లకు ఫార్వర్డ్ చేశారు. వాలంటీర్లకు ఎన్నికల విధులు అప్పగించవద్దంటూ ఆర్డర్స్ పాస్ చేశారు. ఇక సచివాలయ సిబ్బందికి కేవలం ఇంకు పూసే పని ఇవ్వాలన్నారు. వాలంటీర్లను ఎన్నికల విధులు కాకుండా.. వేరే పనులకు వాడుకోవచ్చన్నారు. వీరు ప్రతి పోలింగ్ బూత్‌లో ఒకరు మాత్రమే ఉండాలని ఆదేశించారు. గతంలో బూత్ లెవెల్ ఆఫీసర్‌గా పనిచేసిన వారిని తీసుకోవద్దన్న స్పష్టం చేసింది సీఈసీ. వాలంటీర్లను ఏయే పనులకు వాడతారన్నదానిపై ఇప్పటికింకా స్పష్టత లేదు. అయితే ఇప్పటికే అధికార పార్టీ వాలంటీర్లను తమ సైనికులుగా చెప్పుకొస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘ ఆదేశాలు రావడం వారికి కాస్త ఇబ్బందే. వాలంటీర్ వ్యవస్థను అడ్డంపెట్టుకుని వైసీపీ గెలవాలని చూస్తోందంటూ ప్రతిపక్షాలు ఇప్పటికే విమర్శలు చేస్తున్నాయి. ఇప్పటికైతే పెన్షన్లపంపిణీ, రేషన్ సరఫరా కోసమే వాలంటీర్లను వాడుతోంది ప్రభుత్వం. కోవిడ్ సమయంలో వారు చేసిన సేవలకు గాను గతంలో అవార్డులు, రివార్డులు కూడా ప్రకటించింది. ఈ ఏడాది కూడా వారి సేవలకు అవార్డులు ఇవ్వాలని చూస్తోంది.

# మోడీ చొరవతోనే కొమురవెల్లికి రైల్వేస్టేషన్

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**సిద్దిపేట,ఫిబ్రవరి14:** కొమురవెల్లి మల్లన్న దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం మల్లన్న పాదాల చెంత రైల్వే స్టేషన్ నిర్మించాలని ప్రధాని మోడీ (%ూవీ వీశీఎఱ%) ఆదేశించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితెలిపారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్న రైల్వే స్టేషన్ ఏర్పాటుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. రైల్వే స్టేషన్ నిర్మాణానికి సహకరించిన రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కి ధన్యవాదాలు తెలిపారు. "కొమురవెల్లి కొండ ప్రాంతం కాబట్టి చుట్టు ప్రక్కల ఏటవాలుగా ఉండటం వల్ల స్టేషన్ నిర్మాణానికి అనుకూలంగా లేదని గతంలో నివేదిక ఇచ్చారు. ప్రధానమంత్రిని చాలాసార్లు కలిసి కొమురవెల్లి మల్లన్న స్వామి విశిష్టత వివరించాను. వెంటనే మోడీ.. రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌కి రైల్వే స్టేషన్ నిర్మాణం కోసం ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం మోడీ కృషితో ఈరోజు రైల్వేస్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేసుకున్నాం." అని కిషన్‌రెడ్డి తెలిపారు. "గత యూపీఏ పాలనలో తెలంగాణ రైల్వేల విషయంలో చాలా వివక్ష చూపించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధి కోసం అనేక లైన్ల నిర్మాణాలు చేపట్టారు. సుమారు 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరణ చేస్తున్నాం. రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, రూ.350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్, రూ.450 కోట్లతో కాచిగూడ రైల్వే స్టేషన్, కొత్తగా చర్లపల్లి రైల్వే టర్మినల్ నిర్మాణం చేసుకుంటున్నాం. గత యూపీఏ పాలనలో తెలంగాణ రైల్వే బడ్జెట్ రూ.251 కోట్లు%శొ% నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు రూ.6వేల కోట్లకు పెంచారు. గత తొమ్మిదేళ్లలో రూ. 30 వేల కోట్ల రూపాయలు తెలంగాణ రైల్వే కోసం ఖర్చు పెట్టారు." అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. "మొట్టమెదటిసారిగా మెదక్ రైల్వే స్టేషన్‌ను నేనే ప్రారంభించాను. సిద్దిపేట రైల్వేలైన్‌ను ప్రధాని మోడీ ప్రారంభించారు. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రైల్వే లైన్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు.

# పెద్దలకు నమస్కారాలు, పిల్లలకు ప్రేమాభినందనలు

## రాయబరేలీ వాసులకు సోనియా గాంధీ లేఖ

**రాయబరేలీ,ఫిబ్రవరి14:** కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు, ఎంపీ సోనియా గాంధీ తన నియోజక వర్గమైన రాయబరేలీ వాసులకుఒక లేఖ రాశారు. నేడు రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన సోనియా.. ఇన్నాళ్లుగా తమ కుటుంబాన్ని ఆదరించిన రాయబరేలీ వాసులను ఉద్దేశిస్తూ రాసిన ఆ లేఖ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ' పెద్దలకు నమస్కారాలు, పిల్లలకు ప్రేమాభినందనలు. రాయ్‌బరేలీతో మా కుటుంబానికి ఉన్న బంధాన్ని మాటల్లో చెప్పలేను. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో మీరు మా మామగారైన ఫిరోజ్ గాంధీని మీ ప్రతినిధిగా లోక్‌సభకు పంపారు. ఆ తర్వాత మా అత్తయ్య ఇందిరా గాంధీనీ మీరు మీ ప్రతినిధిగా ఎన్నుకున్నారు. ఊహించని పరిస్థితిలో నా అత్తగారిని, నా జీవిత భాగస్వామిని కోల్పోయిన తరువాత నేను రాయబరేలీ రావాల్సివచ్చింది. ఆ కష్టకాలంలో మీరంతా నన్ను మీ మనిషిగా అక్కున చేర్చుకున్నారు. నన్ను రెండు సార్లు మీ ప్రతినిధిగా ఎంచుకుని లోక్‌సభకు పంపారు. నేను ఈ రోజు ఈ స్థితిలో ఉండటానికి రాయబరేలీ వాసులైన మీరే కారణం. ఈ కాలంలో నేను నా వంతుగా మీరు నామీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నించాను. పెరుగుతున్న నా వయసు, ప్రస్తుత నా ఆరోగ్య పరిస్థితి కారణంగా నేను వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకొంటున్నాను. ఈ విషయం నాకు బాధ కలిగించినా.. నా మనసు మీతోనే ఉంటుంది. ఇప్పటివరకు అనేక విధాలుగా మా కుటుంబానికి అండగా నిలిచిన మీరంతా రాబోయే రోజుల్లోనూ ఇదే రీతిన మాకు అండగా నిలుస్తారని నాకు తెలుసు. త్వరలోనే వచ్చి మిమ్మల్ని తప్పక కలుస్తాను' అని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం సోనియా ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ రాయబరేలీ నుంచి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆమె కుమార్తె, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ పోటీ చేయనున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ప్రియాంక గాంధీ తొలిసారి పోటీ చేయనున్న స్థానంగా రాయబరేలీ నిలవనుంది. ఆది నుంచి గాంధీ కుటుంబానికి పట్టున్న ఈ స్థానం నుంచే ప్రియాంకా గాంధీ పోటీ చేయాలని కాంగ్రెస్ నేతలు సూచిస్తున్నారు. 2019 ఎన్నికల్లో దేశవ్యాప్తంగా మోదీ హవా నడిచినా, యూపీలో అది మరింత ప్రబలంగా కనిపించినా.. రాయబరేలీలో మాత్రం సోనియా గెలిచి సత్తా చాటారు. ఎంపీగా సోనియా గాంధీ రాయబరేలీని పారిశ్రామికంగా పరుగులెత్తించారు.

# ముగిసిన రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ గడువు

నామినేషన్ల దాఖలు చేశారు.. రెండు సెట్ల నామినేషన్ల దాఖలు చేశారు వైసీపీ రాజ్యసభ అభ్యర్థులు వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి, గొల్ల బాబూరావు.. అయితే, రాజ్యసభ రేసుకు దూరంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. ఈ సారి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని నేతలకు క్లారిటీ ఇచ్చారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు.. దీంతో, వైసీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు.. ఏకగ్రీవం లాంఛనమే కాగా.. నామినేషన్ల పరిశీలన ,ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత వైసీపీ ముగ్గురు అభ్యర్థులు ఎన్నిక అయినట్టు ఈసీ అధికారికంగా ప్రకటించనునుంది.కాగా.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్యంగా బరిలోకి దిగి.. తమ అభ్యర్థిని గెలిపించుకుంది తెలుగుదేశం పార్టీ.. దీంతో, రాజ్యసభ ఎన్నికల పోటీ విషయంలో టీడీపీ ఎలాంటి స్టెప్ తీసుకుంటుంది అనే చర్చ జోరుగా సాగింది.. వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలతో పాటు.. సీట్లు దక్కని సిట్టింగులు, మరికొందరు ఎమ్మెల్యేలు వైసీపీపై అసంతృప్తితో ఉన్నారని.. ఇది క్యాష్ చేసుకోవడానికి టీడీపీ తన అభ్యర్థిని పోటీకి దింపుతుందనే ప్రచారం సాగింది. కానీ, బలం లేకపోవడంతో బరిలో దిగకూడదని నిర్ణయించుకుంది టీడీపీ.. పార్టీ సీనియర్ల సమావేశంలో స్వయంగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడే ఈ విషయాన్ని ప్రకటించారు.. ఇక, రేసు నుంచి టీడీపీ తప్పుకోవడంతో మూడు సీట్లు వైసీపీ ఖాతాలోకి వెళ్లడం ఖాయమైపోయింది.

## చాపకింద నీరులాగా

# విస్తరిస్తున్న డ్రగ్స్

**హైదరాబాద్,ఫిబ్రవరి14**: డ్రగ్స్.. ఈ మాట వింటే భయం పుడుతోంది. హైదరాబాద్ మహా నగరాన్ని పట్టి పీడిస్తున్న అంశాల్లో ఒకటి. పోలీసులు ఎన్ని చర్యలు చేపట్టినా.. చాప కింద నీరులాగా విస్తరిస్తూ.. విస్తుపోయేలా చేస్తోంది. యువతలో మాదకద్రవ్య వినియోగం పెరిగిపోవడమే కాదు. ఇప్పుడదీ మైనర్‌ల వద్దకు సైతం చేరి ఆందోళన కలిగిస్తోంది. విశ్వనగరం రోజు రోజుకు డ్రగ్ మాఫియా వింత పుంతలు తొక్కుతోంది. ఎవరికీ డౌట్ రాకుండా ఫుడ్ సప్లయ్ తరహాలో డ్రగ్ డోర్ డెలవరీ చేసే స్థాయికి ఎదిగింది. హైదరాబాద్ మహా నగరంలో 2023 జూన్ 01 నుంచి డిసెంబర్31 వరకు కేవలం గంజాయికి సంబంధించి 30 కేసుల్లో 84 మంది అరెస్ట్ అయ్యారు. అందులో భాగంగా దాదాపుగా 4కోట్ల 13 లక్షలు విలువచేసే 19,035 కిలోల నిషేధ గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించి మొత్తంగా 182 మందిని అరెస్ట్ చేసినట్లు ఎన్‌సీఆర్‌బీ నివేదిక స్పష్టం చేస్తోంది. మరి వీటికి కారణం ఏంటి.? ఎందుకు అంటే మాత్రం పలు కారణాలు కనిపిస్తున్నాయి. పెంపకంలో లోపాలు, ఒత్తిడి వల్ల మైనర్లు కూడా సిగరెట్లు సహా మాదక ద్రవ్యాల వినియోగానికి పాల్పడుతున్నారని మానసిక నిపుణులు అంటున్నారు. మాదక ద్రవ్యాలు, ఈ-సిగరేట్ వినియోగానికి సంబంధించి 2021తో పోలిస్తే 900 కేసులు పెరిగి, 2022లో 2,498 కేసులు మైనర్లపై నమోదయ్యాయని అధికారులు చెబుతున్నారు. అది 2023లో 28 శాతం పెరిగినట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

## బంజారాల ఆరాధ్య దైవం

# సంత్ సేవాలాల్ మహారాజ్

- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- బొమ్మలరామారం మండలం చీకటి మామిడిలో ఘనంగా వేడుకలు







**యాదాద్రి భువనగిరి, క్విక్ టుడే :** బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కొనియాడారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలు బొమ్మలరామారం మండలం చీకటి మామిడి తిరుమలనాథ స్వామి ఆలయ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా చీకటి మామిడి చౌరస్థలో బంజారాలతో కలిసి బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం తిరుమలనాథ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత సేవాలాల్ మహరాజ్ వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారాల ఆరాధ్య దైవం అన్నారు. బంజారాలకు హిందూ ధర్మ గొప్పతనాన్ని తెలియజేశారని, గత ప్రభుత్వం బంజారాలు కోరిన సెలవును ప్రకటించలేదని, కానీ ఈ మన ప్రజల ప్రభుత్వం ఫిబ్రవరి 15 ను సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని అప్షనల్ సెలవు దినాన్ని ప్రకటించడం చాలా సంతోషమన్నారు. మన జిల్లాలో కూడా బంజారా భవనంతో పాటు సేవాలాల్ మందిరాన్ని నిర్మించడం కోసం ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారాలు, ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ బొమ్మగోని ధర్మభిక్షం గౌడ్ విగ్రహాన్ని

# జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలి

### బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15 (క్విక్ టుడే) :**

కామ్రేడ్ బొమ్మగోని ధర్మభిక్షం గౌడ్ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో ఉన్న క్లాక్ టవర్ సెంటర్లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు తొలి దశ తెలంగాణ ఉద్యమకారుడు స్వాతంత్ర సమరయోధుడు మాజీ పార్లమెంట్ సభ్యుడు కామ్రేడ్ బొమ్మగోని ధర్మ భిక్షం గౌడ్ 102 వ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ బొమ్మగోని ధర్మబిక్షం గౌడ్ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఆయన జీవిత చరిత్ర అని పాఠ్యాంశంలో చేర్పించి భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. విజయవాడ హైవే కి బొమ్మగోని ధర్మబిక్షం గౌడ్ పేరును నామకరణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బడుగు బలహీన వర్గాల కోసం పేదల కోసం గీత కార్మికుల కోసం అనేక విధాలుగా పోరాటం చేసి వారి హక్కులను కాపాడిన గొప్ప నాయకుడు ధర్మబిక్షం గౌడ్ అని అన్నారు. ఉమ్మడి జిల్లా ప్రజలు ధర్మబిక్షం గౌడ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారిని స్ఫూర్తిగా తీసుకొని పోరాట పటిమను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేఖల భద్రాద్రి యువజన నాయకుడు చంద్రశేఖర్ గౌడ్, కారింగు నరేష్ గౌడ్ , చింతల యాదగిరి గౌడ్, కొంపెల్లి రామన్న గౌడ్, పుల్లెంల యాదగిరి గౌడ్, మాద శ్రీనివాస్ గౌడ్, గజ్జి నరేష్ యాదవ్, చింతల విజయ్ కుమార్ గౌడ్, కారింగ్ శంకర్ గౌడ్, జేరిపోతుల లింగయ్య గౌడ్, పాల్గొన్నారు.







## కనుల పండువగా బ్రహ్మంగారి కల్యాణం

**నల్లగొండ, ఫిబ్రవరి 15 (క్విక్ టుడే) :**

జిల్లా కేంద్రం పరిధిలోని చర్లపల్లి లో ఉన్న శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో గురువారం బ్రహ్మంగారి గోవిందమాంబల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. బ్రహ్మంగారి తరపున చౌడోజు అంజయ్య చారి శ్రామిక, గోవిందమాంబ తరపున మేడారం యాదగిరి చారి గిరిజాలు పాల్గొని కల్యాణం జరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు మారో శ్రీనివాస్, నవీన్, విజయ్, సైదులు, శ్రీధర్, సందీప్ , వెంకన్న,రాజు, బ్రహ్మచారి శ్రీనివాస్ , అర్చకులు సంతోష్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ఆదేశిస్తే

# ఎంపీగా పోటీ చేస్తా

### బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకరి మల్లేష్ గౌడ్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15. (క్విక్ టుడే) :**



పార్టీ ఆదేశిస్తే నల్లగొండ పార్లమెంట్ స్థానం నుంచి పోటీకి సిద్ధం అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకరి మల్లేశ్ గౌడ్ వెల్లడించారు. గురువారం నల్లగొండలో జరిగిన ధర్మభిక్షం 102వ జయంతి సభకు సుంకరి మల్లేష్ గౌడ్ అధ్యక్షత వహించారు .ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు .కులసంఘాలు .పట్టణ ప్రముఖులు, న్యాయవాదులు, కవులు కళాకారులూ, అన్ని రాజకీయ పార్టీల నాయకులు .బడుగు బలహీన వర్గాల ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .ఈ సందర్భంగా మల్లేశ్ గౌడ్ మాట్లడుతూ ధర్మ భిక్షం జీవితం ఆనాడు నిజాం కు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, పోరాడి మచ్చలేని నీతి నిజాయితీ గల నాయకుడిగా రాజీయాలకే వన్నె తెచ్చిన మహానాయకుడిని స్మరించుకోవడం గర్వకారణం అన్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా, సేవలందించారని కొనియాడారు. అవకాశం వస్తే నల్గొండ నుండి ఎంపీగా పోటీ చేస్తానని తెలియచేశారు .ఈ కార్యక్రమంలో చీర పంకజ్. లాడcగి గోవర్ధన్, ఎంబిసీ, సత్యనారాయణ, పబ్బు వీరస్వామి, కొండా వెంకన్న, గాదె వినోద్ రెడ్డి, అదిరెడ్డి బొర్రా సుదాకర్ జిమ్ గౌడ్, నాగరాజు గౌడ్, ఏడుకొండలు పర్వతాలు , దత్త గణేష్, రఘుపతి, ఖమ్మం పాటి వెంకన్న గౌడ్, ఎల్వీ యాదవ్. దుదుకు లక్ష్మీనారాయణ, జనార్దన్ గౌడ్, అంబటి వెంకన్న, రాంమోహన్ పుల్లెంల యాదగిరి, చర్లపల్లి శ్రీను గౌడ్, జెర్రిపోతుల లింగయ్య గౌడ్, దేశగాని అంజయ్య గౌడ్, గీతకార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ కు

# యూఎస్పీసీ సంపూర్ణ మద్దతు

### గడియారం సెంటర్ వద్ద ఉపాధ్యాయుల నిరసన ప్రదర్శన




**నల్లగొండ. ఫిబ్రవరి 15 (క్విక్ టుడే) :** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నల్లగొండ జిల్లా ఆధ్వ ర్యంలో నల్లగొండ కేంద్రంలో గల గడి యారం సెంటర్ వద్ద పెద్ద సంఖ్యలో ఉపా ధ్యాయులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలో డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, విద్యుత్ చట్ట సవరణను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను, అమ్మకాన్ని నిపివేయాలని, కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటానికి పిలుపునిచ్చారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు మాట్లాడుతూ.. ఈ నెల 16 న కేంద్ర కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఉపాధ్యాయ సంఘాల యుఎస్పీసీ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని అన్నారు. కేంద్రప్రభుత్వ విధానాలతో కార్మికులు, రైతులు, సాధారణ ప్రజలతోపాటు మధ్యతరగతి ఉద్యోగులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు లేవు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ నాయకులు రత్నయ్య మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఉద్యోగ భద్రత లేదు. ఏళ్ళ తరబడి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కొనసాగిస్తున్నారు అని అన్నారు. యు టి ఎఫ్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ కేంద్రం గత పదేళ్ళలో ఆదాయపన్ను స్లాబులను సవరించలేదని, రాయితీ మొత్తాన్ని పెంచలేదు అని మండిపడ్డారు. అన్ని వస్తువులపై జీఎస్టీ వసూలు చేస్తూ వేతన జీవులపై ఆదాయపన్ను భారాన్ని అధికంగా మోపి, కార్పొరేట్లకు మాత్రం పన్నుల్లో రాయితీలు కల్పించారని, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు ఉద్యోగుల ఆదాయపన్ను శ్లాబులు సవరించాలని, ఆదాయ పన్ను రాయితీ పరిమితిని పెంచాలని, %ూఖీ=ణూ% చట్టాలను లను రద్దు చేసి %జూూ% రద్దుపరిచి పాత పెన్షన్ పునరుద్దరించాలని , %చీజూ% - 2020 రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బందుకు మద్దతుగా జరిగిన నిరసన ప్రదర్శనలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఖుర్షీద్మియా టిఎస్యుటిఎఫ్ జిల్లా నాయకులు నర్రా శేఖర్ రెడ్డి, బడుగు అరుణ, సంతోషం, నలపరాజు వెంకన్న, గేర నర్సింహ, మురళయ్య, ఎరనాగుల సైదులు, సైదులు, వివిధ మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 16న గ్రామీణ భారత్ బంద్..

# ఇంటింటికి కరపత్రాల పంపిణీ



**నల్లగొండ, ఫిబ్రవరి 15 (క్విక్ టుడే) :** కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరుగుతున్న కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ పిలుపునిచ్చారు. గురువారం కతాల గూడెంలో జి చెన్నారం, దండెంపల్లి గ్రామాలలో కార్మిక సమ్మె- గ్రామీణభారత్ బంద్ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తుందని ఆరోపించారు రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం కావాలని ఢిల్లీలో పోరాడుతుంటే వారిపై బాశ్పవాయులు, నీటి ఫిరంగులు ఉపయోగించి వెనక్కి కొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం లో నిరసన తెలిపే హక్కు లేకుండా నియంతృత్వంగా వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. తక్షణమే కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి పట్టణ ప్రాంతాలకు విస్తరింపజేసి రోజు కూలి 600లకు పెంచి , 200 రోజుల పని దినాలు కల్పించాలని కోరారు. శుక్రవారం రోజున జరుగు కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో వ్యవసాయ కార్మికులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నలని కోరారు.

వేర్వేరు చోట్ల జరిగిన ఇంటింటికి కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కట్ట అంజయ్య, కార్యదర్శి గోలి నరసింహ, పట్టణ ఉపాధ్యక్షులు తెలకపల్లి శ్రీను,వడ్డే ధనమ్మ, వ్యవసాయ కార్మికులు కవిత, యాదమ్మ, చిట్టెమ్మ, బక్కమ్మ, లింగమ్మ, బాలమ్మ, వెంకటమ్మా, సునీత, కోటమ్మా, సైదమ్మ రేణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ



**మేడ్చల్ కలెక్టరేట్, క్విక్ టుడే :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ పూర్తి అయ్యింది. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఈ నెల 5 నుండి ప్రారంభమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలైన ఈవీఎం, వీవీ ప్యాట్, బ్యాలెట్ బాక్స్ ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ ఈ నెల 15 నాటికీ పూర్తయిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియలో 26 మంది ఈ సి ఐ ఎల్ ఇంజినీర్ల బృందం సహకారంతో ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా మార్గదర్శకాల మేరకు ఎలక్ట్రానిక్ వోటింగ్ యంత్రాల ను చెకింగ్ చేయడం జరిగింది. 14, 15 తేదీలలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించిన అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌన్లలో భద్రపరిచి సీల్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. ఆర్. ఓ. హరిప్రియ, తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డి, పార్టీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడి కుటుంబాన్ని ఆదుకున్న టాడి కార్పొరేషన్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15 (క్విక్ టుడే) :** కేజీ కేఎస్ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న నల్లగొండ జిల్లా కనగల్ మండలం పర్వతగిరి గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు నకరికంటి శంకరయ్య వృత్తిరీత్యా తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాద వశాత్తు జారి పడి కాలు చేతులు విరుగగా, ఆసుపత్రులు ఖర్చుల సహాయంగా రూ.15 వేల చెక్కులను టాడి కార్పొరేషన్ నుండి మంజూరు కాగా గురువారం నల్లగొండ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న బాధిత కుటుంబాలకు చెక్కును అందజేశారు. వెంటనే స్పందించి ఆర్థిక సహకారం అందిస్తున్న బీసీ కార్పొరేషన్ చైర్మన్, ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం ఐ ఏ ఎస్ తాడి కార్పొరేషన్ ఎండి ఉదయ్ ప్రకాష్, ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, సెక్షన్ ఆఫీసర్ పాముకుంట్ల రవీందర్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులు, కల్లుగీత కార్మిక సంఘం నల్గొండ జిల్లా కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సంఘం అధ్యక్ష కార్యదర్శులు యాదయ్య సోము ముత్యాలు కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ కుమార్ చవగాని రమేష్ నాగరాజు నకరికంటి చంద్రయ్య రమణ బాక్క రామచంద్రమ్మ నకరికంటి శిరీష పాల్గొన్నారు.

# జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ కు శుభాకాంక్షలు



**నల్లగొండజిల్లా ప్రతి నిధి, ఫిబ్రవరి 15 (క్విక్ టుడే) :** నల్లగొండ అడిషనల్ ఎస్పీ గా రాముల నాయక్ జాయినింగ్ అయిన సందర్భంగా టి వై ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమర్ సింగ్ నాయక్ మోతిలాల్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టి వై ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహా మాట్లాడుతూ రాములు నాయక్ జిల్లా అడిషనల్ ఎస్పీ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# జాతీయ స్థాయి అండర్ 19 కబడ్డీ పోటీలకు ఎస్ఆర్ విద్యార్థి ఎంపిక



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15 (క్విక్ టుడే) :** పట్టణంలోని ఎస్ ఆర్ కళాశాల విద్యార్థి జాతీయ స్థాయి అండర్19 కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 23 నుంచి 29 వరకు కర్ణాటక రాష్ట్రంలోని మండిలో నిర్వహించే జాతీయ అండర్ 19 కబడ్డీ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి ఎస్ ఆర్ జూనియర్ కాలేజీ, నల్లగొండ జిల్లా నుండి సంపత్ ఎన్నికయ్యారు. జాతీయ అండర్ 19 కబడ్డీ పోటీల్లో సెలెక్ట్ అయిన సంపత్ ని ఈ సందర్భంగా ఎస్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, సీఈఓ సురేందర్‌రెడ్డి, నల్లగొండ జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి, అసిస్టెంట్ జోనల్ సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు రాజశేఖర్ రెడ్డి, కమలాకర్, అరుణ్‌కుమార్, ఏఓ సరితారెడ్డి, కరుణాకర్, పరమేష్, పీఈటీ లింగస్వామితో పాటు ఇతర అధ్యాపకులు అభినందించారు.



# గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్

## పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ అని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేవాలాల్ బంజార వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సేవాలాల్





మహరాజ్ అని అభివర్ణించారు. బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ నాగరిక సమాజానికి దూరంగా ఉంటూ అటవీ ప్రాంతాల్లో జీవిస్తున్న గిరిజనులకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు. బంజారాల ఆలోచన, వారి జీవన విధానంలో మార్పులు తీసుకొచ్చిన మహానుభావుడు సేవాలాల్ మహరాజ్. సాంఘిక సమానత్వం కావాలంటూ, బంజారాలు ఆర్థికంగా బలపడాలంటూ పలు బోధనలు చేశారని సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. వారి ఆలోచనలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేయడం, ఆత్మగౌరవ ప్రతీకగా బంజారా భవన్ నిర్మించి లంబాడీల జీవన విధానం, సంస్కృతిని తెలిపే విధంగా గ్యాలరీలు ఏర్పాటు చేసి, బంజారాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు ఈశ్వర్ రెడ్డి, పాశం బుచ్చియాదవ్, అసోసియేషన్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# మేడిగడ్డపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

- కేఆర్ఎంబీపై రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షం పెట్టాలి
- నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఘోర వైఫల్యం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15 (క్విక్ టుడే) :** మేడిగడ్డ ప్రాజెక్టులో పిల్లర్లు కుంగడంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కే ఆర్ ఎం బి పై తక్షణమే అఖలపక్ష సమావేశం నిర్వహించాలని, నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులకు నిధులను కేటాయించాలని పిలుపునిచ్చారు. మేడిగడ్డ ప్రాజెక్టును బొందల గడ్డగా మార్చింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని కెసిఆర్ పై మండిపడ్డారు. గురువారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయంలో నల్లగొండ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులన్ని ఉమ్మడి రాష్ట్రంలో మంజూరు అయ్యాయని గత ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులకు మాత్రమే శంకుస్థాపనలు చేశారని ఏ ఒక్క కొత్త ప్రాజెక్టులు మంజూరు చేయలేదని విమర్శించారు. బి ఆర్ఎస్ పాలనలో రైతాంగానికి తీరని అన్యాయం జరిగిందని అన్నారు. వాస్తవానికి కెసిఆర్ నల్లగొండ బహిరంగ సభకు వచ్చేటప్పుడు క్షమాపణ చెప్పి రావాల్సిందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అసెంబ్లీ సమావేశాలు సజావుగా సాగలేదని ప్రతిపక్ష నాయకులకు సమయం ఇవ్వకుండా సమావేశాలు నిర్వహించారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ అసెంబ్లీ సమావేశాలు రచ్చబండ, పిట్టల సభగా సాగుతున్నాయని దుయ్య బట్టారు. జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో అధికార పక్షం, ప్రతిపక్షాల మధ్య రాష్ట్రంలో ప్రధాన చర్చ, నిరుద్యోగుల సమస్యలు, ప్రజల సమస్యల పై చర్చలు నిర్వహించకుండా అసెంబ్లీ రచ్చబండ గా జరుగుతున్నాయని ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాలు ఉదాత్తంతంగా నడవాలని పేర్కొన్నారు. కేంద్రాల్లో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తూ దేశాన్ని కార్పొరేట్ వర్గాలకు అప్పజెప్తూ ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ చెయ్యడాన్ని నిరసిస్తూ శుక్రవారం జరుగు గ్రామీణ భారత్ బంద్ కు సిపిఐఎం సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 2015లో శంకుస్థాపన చేసిన చర్లగూడెం రిజర్వాయర్ కనీసం భూ నిర్వాసితులకు కూడా పూర్తి నష్టపరిహారం ఇవ్వలేదు డిండి ఎత్తిపోతల పథకానికి ఎక్కడి నుండి నీరు తీసుకోవాలో కనీసం డి పి ఆర్ కూడా ఈ ప్రభుత్వం రూపొందించలేదన్నారు. నల్లగొండ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టానని ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఈ పది సంవత్సరాల కాలంలో నల్గొండ జిల్లాలో ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేకపోయారని తెలిపారు. డిండి ఎత్తిపోతల పథకాన్ని అస్పష్టంగా తయారుచేసి సంవత్సరాలు తరబడి సాగు తాగునీరు ఇవ్వకుండా మునుగోడు దేవరకొండ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఇవాళ మళ్లీ వచ్చి కేసీఆర్ నిన్న జరిగిన బహిరంగ సభలో శుద్ధ అబద్ధాలు మాట్లాడని ఆ మాటలు తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డబ్బికార్ మల్లేష్, తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, పాలడుగు ప్రభావతి, కందాల ప్రమీల, చిన్నపాక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# పీర్జాదిగూడ నూతన కమిషనర్ కు శుభాకాంక్షల వెల్లువ

**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా త్రిలేశ్వర్ రావు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, కౌడే పోచయ్య, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి, చెరుకు పెంటయ్య, జావీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ‘ఇండియా’ బ్లాక్‌కు మరో ఎదురుదెబ్బ..
## ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తామన్న ఫరూక్ అబ్దుల్లా

**శ్రీనగర్:** ప్రతిపక్షాల కూటమి ‘ఇండియా’ బ్లాక్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని జమ్మూకశ్మీర్‌కు చెందిన నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) నిర్ణయించింది. ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకోకుండా తమ పార్టీ పోటీ చేస్తుందని ఎన్సీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా తెలిపారు. ‘సీట్ల భాగస్వామ్యానికి సంబంధించినంతవరకు, నేషనల్ కాన్ఫరెన్స్ తన సొంత బలంతో ఎన్నికల్లో పోటీ చేస్తుందని నేను స్పష్టం చేస్తున్నా. దాని గురించి రెండు అభిప్రాయాలు లేవు. ఇకపై దీని గురించి ఎలాంటి ప్రశ్నలు లేవు’ అని అన్నారు.కాగా, ప్రతిపక్షాల కూటమి ‘ఇండియా’ బ్లాక్ నుంచి ఒక్కో పార్టీ తప్పుకుంటున్నాయి. ఈ కూటమి ఏర్పాటుకు కీలకంగా వ్యవహరించిన జేడీ(యూ) చీఫ్, బీహార్ సీఎం నితీశ్ కుమార్ తొలుత యూటర్న్ తీసుకున్నారు. మహాకూటమి ప్రభుత్వం నుంచి తప్పుకున్న ఆయన, ఎన్డీయే మద్దతుతో మరోసారి సీఎంగా ప్రమాణం చేయడంతోపాటు కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఢిల్లీ, పంజాబ్‌లో ఒంటరిగా పోటీ చేస్తామని ఆప్ చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. అలాగే టీఎంసీ అధినేత్రి, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా తమ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తు ఉండబోదని ఇప్పటికే స్పష్టం చేశారు.



# అంతరిక్షంలో రష్యా అణ్వాయుధాలు..
## అమెరికా ఆందోళన

**న్యూయార్క్:** అంతరిక్షంలో అణ్వాయుధాల మోహరించేందుకు రష్యా ప్లాన్ చేస్తున్నట్లు అమెరికా పేర్కొన్నది. జాతీయ భద్రతకు ఇది తీవ్ర విఘాతంగా మారే అవకాశాలు ఉన్నట్లు అమెరికా తెలిపింది. న్యూ యార్క్ టైమ్స్‌లో దీనికి సంబంధించిన కథనం వచ్చింది. అమెరికా శాటిలైట్ వ్యవస్థను రష్యా అంతరిక్ష అణ్వాయుధం ప్రమాదంలో నెట్టివేస్తుందని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ఇంటెలిజెన్స్ అధికారులు నివేదికను తయారుచేశారు.
అయితే ప్రస్తుత దశలో అంతరిక్ష ఆయు ధాన్ని ఢీకొనే వ్యవస్థ తమ వద్ద లేదని అమెరికా అంటోంది.రష్యా ఆయుధం వల్ల అంతరిక్షంలోని కమ్యూనికేషన్, నిఘా వ్యవస్థ ధ్వంసం అయ్యే అవకాశాలు ఉన్నట్లు రిపోర్టులో తెలిపారు. 196 7లో కుదిరిన ఒటర్ స్పేస్ ట్రీటీని రష్యా ఉల్లంఘిస్తుందా అన్న అనుమానాలు వ్యక్తం అవు తున్నాయి. ఆ ఒప్పందం ప్రకారం అన్ని రకాల అంతరిక్ష అణ్వాయుధాలపై నిషేధం ఉన్నది. నిజా నికి అంతరిక్షంలో అణ్వాయుధాన్ని రష్యా మోహరిస్తుందో లేదో తెలియదు. కానీ అమెరికా ఇం టెలిజెన్స్ అధికారులు మాత్రం అధ్యక్షుడు బైడెన్‌కు రిపోర్టును చేరవేశారు. అయితే రష్యా ఆ యుధం గురించి పూర్తి సమాచారాన్ని కాంగ్రెస్ సభ్యులకు తెలియజేయాలన్న వాదనలు వినిపిస్తున్నాయి.



# మోదీ గ్రాఫ్‌ను తగ్గించాల్సి ఉంది..
## రైతు నేత వ్యాఖ్యలపై దుమారం

**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ గ్రాఫ్‌ను తగ్గించాల్సి ఉందని ఒక రైతు నేత అన్నారు. రామ మందిరం వల్ల మోదీ గ్రాఫ్ పెరిగిందని ఆయన తెలిపారు. అయితే లోక్‌సభ ఎన్నికలలోపు మోదీ గ్రాఫ్‌ను తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ రైతు నేత చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపాయి. కనీస మద్దతు ధరతోపాటు పలు డిమాండ్ల సాధన కోసం రైతులు మరోసారి ఢిల్లీ బాటపట్టారు. అయితే ఢిల్లీ, హర్యానా సరిహద్దు ప్రాంతంలో వారిని అడ్డుకునేందుకు ఆ రాష్ట్ర పోలీసులు ప్రయత్నిస్తున్నారు.కాగా, భారతీ కిసాన్ యూనియన్ (ఏక్తా సిద్ధూపూర్) నాయకుడు జగ్జిత్ సింగ్ దల్లెవాల్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు.
ప్రధాని మోదీని ఆయన విమర్శించారు. ‘మోదీ పాపులారిటీ పీక్‌లో ఉంది. రామమందిరం కారణంగా ఆయన గ్రాఫ్ పెరిగింది. మనకు తక్కువ సమయం ఉంది (2024 లోక్‌సభ ఎన్నికలు). మోదీ గ్రాఫ్‌ను తగ్గించాలి’ అని అన్నారు.మరోవైపు రైతు నేత చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపాయి. బీజేపీతోపాటు ఆ పార్టీకి చెందిన హర్యానా సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ దీనిపై స్పందించారు. రైతులకు ఎవరో మద్దతిస్తున్నారని ఆరోపించారు. రైతులు ఇంత భారీ నిరసన చేపడితే ప్రధాని మోదీకి మద్దతివ్వడం ప్రజలు మానేస్తారా? అని ప్రశ్నించారు. నిరసన తెలిపేందుకు ఇది సరైన పద్ధతి కాదని అన్నారు.




# రైతుల ఛలో ఢిల్లీ..! సరిహద్దుల్లో
## 30వేల మంది బలగాలతో భారీ భద్రత..!



**న్యూఢిల్లీ:**రైతుల ఆందోళన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. గతంలో మాదిరిగా ఈసారి ఎట్టి పరిస్థితుల్లో రైతులను ఢిల్లీ సరిహద్దుల్లోకి ప్రవేశించకుండా గట్టి భద్రతా ఏర్పాట్లు చేసింది. ఢిల్లీ సరిహద్దుల్లోకి రైతులు రాకుండా అడ్డుకోవాలని కేంద్ర హోంశాఖ పోలీస్ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాజధాని సరిహద్దుల్లో అభేద్యమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఘాజీపూర్, సింఘు, తిక్రీ సరిహద్దులతో పాటు న్యూఢిల్లీ జిల్లాలోనే 30వేల మందికిపైగా పోలీసులను మోహరించారు. పోలీసు కమిషనర్ సంజయ్ అరోరా స్వయంగా భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.స్వయంగా సరిహద్దులకు వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. దేశ రాజధాని సరిహద్దుల్లో 200 కంపెనీల ఢిల్లీ పోలీసులను మోహరించారు. ఒక్కో కంపెనీలో 70 మంది వరకు సిబ్బంది ఉంటారు. వారిని సింఘు, టిక్రీ, ఘాజీపూర్ సరిహద్దుల్లో నియమించారు. హోం మంత్రిత్వశాఖ మరో 82 కంపెనీలను పోలీస్‌శాఖకు అప్పగించింది. మొత్తం 150 కంపెనీల సిబ్బందిని బందోబస్తు కోసం మోహరించారు.
న్యూఢిల్లీలోనే 1,260 మంది ఔటర్ ఫోర్స్ పోలీసులను మోహరించారు. జిల్లాలోనే 1000 మందికిపైగా పోలీసులు నిఘా ఉంచారని న్యూ ఢిల్లీ జిల్లా పోలీస్ కమిషనర్ దేవేశ్ కుమార్ మహాలా తెలిపారు. హోంమంత్రి, ప్రధాని నివాసం, ఇతర వీవీఐపీ స్థలాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.అలాగే, ముఖ్యమైన ప్రదేశాల్లో పికెట్లు, ప్రత్యేక పెట్రోలింగ్ చేపడుతున్నారు.అయితే, రైతులు చొచ్చుకొని ఢిల్లీలోకి వస్తే ఛత్రసాల్ స్టేడియంలో నిరసన తెలిపేందుకు అనుమ తించనున్నట్లు తెలిసింది. అయితే, ప్రస్తుతానికి స్టేడియాన్ని డిటెన్షన్ సెం టర్‌గా మార్చేందుకు ఢిల్లీ సర్కారు నిరాకరించింది. స్టేడియంలో ప్రదర్శన కోసం లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి తీసుకోనున్నట్లు తెలుస్తున్నది. మరో వైపు రైతుల ఆందోళన, పోలీసుల మోహరింపు నేపథ్యంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోతున్నది. 44వ నెంబర్ జాతీయ రహదారిని సింఘు సరిహద్దుల్లో మూసివేశారు. దీంతో ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని రైతులకు పోలీసులు అడ్వైజరీని జారీ చేశారు.

## ఎలక్టోరల్ బాండ్స్‌పై సుప్రీం తీర్పును స్వాగతించిన మాజీ సీఈసీ



**హైదరాబాద్ :** ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్‌ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ప్రజాస్వామ్యానికి మేలు చేస్తుందని మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎస్‌వై ఖురేషీ గురు వారం స్వాగతించారు. ఎలక్టోరల్ బాండ్స్ రాజ్యాంగ విరుద్ధమని, భావప్రకటనా స్వేచ్ఛ, సమాచార హక్కుకు ఉల్లంఘన అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది.రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చే వారి పేర్లతో కూడిన వివరాలను ఎన్నికల కమిషన్‌కు అందించాలని ఎస్‌బీఐని కోరింది. ఈ తీర్పు ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరిస్తుందని, గత కొన్నేండ్లలో సుప్రీంకోర్టు నుంచి వచ్చిన చారిత్రాత్మక తీర్పు ఇదని, ఇది ప్రజాస్వామ్యానికి ఊతం ఇస్తుందని ఖురేషీ పేర్కొన్నారు.ఈ విషయంపై తామంతా చాలా ఏం డ్లుగా కలత చెందుతున్నామని, తాము లేవనెత్తిన ప్రతి అంశం తీర్పులో ప్రతిబింబించిందని మాజీ సీఈసీ వివరించారు. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. రాజకీయ పార్టీలు అందుకునే విరాళాల్లో పారదర్శకతను తీసుకువచ్చే క్రమంలో నగదు విరాళాలకు ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం 2018 జనవరి 2న ప్రత్యామ్నాయంగా ఎలక్టోరల్ బాండ్స్‌ను ప్రవేశపెట్టింది.

## బాధితులకు అండగా నిలిచేవే భరోసా కేంద్రాలు : మంత్రి దామోదర



**మెదక్ :** మహిళలు, చిన్నారులు ఎలాంటి వేదనకు గురికాకుండా ప్రభుత్వ యంత్రాంగం మేమున్నామని తెలిపేది భరోసా కేంద్రమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అన్నారు. రూ.2 కోట్లతో మెదక్ నిర్మించిన భరోసా కేంద్రాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుతో కలిసి ప్రారంభించారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. భరోసా కేంద్రం ముఖ్య ఉద్దేశం మహిళలు, పిల్లలపై ఎలాంటి లైంగిక దాడికి గురైనా తక్షణమే వారిని ఆదుకోవాలన్నారు. కౌన్సెలింగ్ ఇచ్చి కేసు రిజిస్టర్ చేసుకునీ వైద్యం అందించాలన్నారు. అలాగే కేసు నమోదు అయినప్పుడు ఆర్థిక సహాయం అందించాలని ఆయన పేర్కొన్నారు. చివరగా జడ్జి మెంట్ వచ్చినప్పుడు సంపూర్ణ ఆర్థిక మద్దతు ఇవ్వాలని చెప్పారు.2022 ఆగస్టు నుంచి ఇప్పటివరకు 135 కేసులు నమోదు అయ్యాయని, వారికి సుమారు రూ.27 లక్షల పైచిలుకు ఆర్థిక సహాయం చేశామన్నారు. మహిళలు, పిల్లలు ఎలాంటి మానసిక వేదనకు గురికాకుండా కాపాడే విధంగా ఈ భరోసా సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. భరోసా కేంద్రాలు రాని జిల్లాలో త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.

## సైంటిఫిక్ హీలింగ్ పుస్తకం తెలుగు అనువాదం రిలీజ్



**హైదరాబాద్:** యోగదా సత్సంగ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు, ఒక యోగి ఆత్మకథ రచయిత పరమహంస యోగానంద రచించిన ‘సైంటిఫిక్ హీలింగ్ ఎఫర్మేషన్స్’ తెలుగు అనువాదం “శాస్త్రీయమైన స్వాస్థ్యకారక దివ్యసంకల్పాలు” అనే పుస్తకాన్ని ఇవాళ విడుదల చేశారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ లోని యో గదా సత్సంగ సొసైటీ ఆఫ్ ఇండియా స్టాలులో ఈ పుస్తకాన్ని స్వామి ప్రజ్ఞానంద విడుదల చేశారు. ఈ పుస్తకంలో సాధకుడిలోని స్వస్థతాశక్తిని అర్థం చేసుకొని నిత్యజీవితంలో ఆచరిం చడానికి ఈ పుస్తకం ఒక మార్గదర్శినిగా ఉపయోగపడుతుందని స్వామీజీ తెలిపారు. ఆత్మసాక్షాత్కారం కోసం క్రియాయోగ ధ్యాన ప్రక్రియను అభ్యాసం చేయాలని స్వామి ప్రజ్ఞానంద సూచించారు. క్రియాయోగ పాఠాల కోసం హైదరాబాద్లోని యోగదా సత్సంగ సొసైటీ ఆఫ్ ఇండియా ధ్యాన కేంద్రాన్ని సందర్శించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు క్రియాయోగులు, భక్తులు పాల్గొన్నారు.

## దారుణం.. పల్నాడు జిల్లాలో ఇద్దరు బాలికలపై అత్యాచారం అమరావతి : పల్నాడు జిల్లా



**నరసరావుపేట:**నరసరావుపేటలో దారుణం జరిగింది. కొందరు యువకులు ఇద్దరు బాలికలకు మత్తు మందు ఇచ్చి అత్యాచారం జరిపిన ఘటన జిల్లాలో సంచలనం కలిగిస్తుంది. నరసరావుపేటలో బుధవారం సాయంత్రం నుంచి ఇద్దరు బాలికలు కనిపించకుండా పోయారు. దీంతో కంగారు పడ్డ వారి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు అదృశ్యం కేసును నమోదు చేసి అప్రమత్తమయ్యారు.సీరియస్‌గా తీసుకున్న పోలీసులు అన్ని పోలీసు స్టేషన్లకు సమాచారం అందించడంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ దశలో ఇద్దరు బాలికలు గృహ నిర్బంధంలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఆ ఇంటిపై దాడి చేసి బాలికలను కాపాడి తల్లిదండ్రులకు అప్పగించారు.యువకులు శీతల పానీయంలో మత్తుమందు కలిపి బాలికలకు ఇవ్వడంతో వాటిని తాగిన ఇద్దరూ స్పృహ పడిపోవడంతో వారిని గదిలోకి తీసుకెళ్లి అత్యాచారం జరిపినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు వివరించారు.

## ఏపీని సర్వనాశనం చేసేందుకే వారంతా ఏకం : మాజీ మంత్రి వెలంపల్లి



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌ను సర్వనాశనం చేసేందుకు ప్రతిపక్షాలన్నీ ఏకమవుతున్నాయని ఏపీ మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. టీడీపీ, జనసేన, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు తోడేళ్లులా రాష్ట్రాన్ని ముంచేయడానికి ఎన్నికలకు వస్తున్నారని దుయ్యబట్టారు. అమరావతి పేరిట చంద్ర బాబు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి కోట్లు గడిం చారని ఆరోపించారు.రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు రుణమాఫీ అని చెప్పి మహిళా లోకాన్ని మోసం చేశారని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వస్తే అమ్మ బడి, అమ్మకు వందనం లాంటి పథకాలను , వలంటీర్ల వ్యవస్థను తొలగిస్తారని పేర్కొన్నారు. మాజీ మంత్రి బోండా ఉ మా డ్రైనేజీల కాల్వ గట్ల నిర్మాణంలో కోట్లాది రూపాయలు అవినీతికి పాల్పడ్డాడని విమర్శించారు. ఆయన విజయవాడ నగర అభివృద్ధి మొత్తాన్ని నాశనం చేశారని వెల్లడించారు.

## బోయింగ్ డిఫెన్స్ ఇండియా ఎండీగా నిఖిల్ జోషి



**న్యూఢిల్లీ:** బోయింగ్ ఇండియా డిఫెన్స్(బీడీఐ) మేనేజింగ్ డైరెక్టర్‌గా నిఖిల్ జోషిని యమించినట్లు బోయింగ్ సంస్థ ప్రకటించింది. భారత్‌లో తమ ఆపరేషన్స్‌ను మరింత బలోపేతం చేయనున్నట్లు ఆ సంస్థ తెలిపింది. బోయింగ్ కంపెనీకి చెందిన పలు రకాల విమానాలు, హెలికాప్టర్లను ఇండియా వినియోగిస్తున్న విషయం తెలిసిందే. భారత్ వద్ద 11 సీ-17 విమానాలు, 22 ఏహెచ్-64 అపాచీలు, 15 సీహెచ్-47 చినూక్‌లు, 12 పీ-8ఐలు, 3 వీవీఐపీ విమానాలు(737 ఫ్రేమ్), ఉన్నాయి

## రేపు రథసప్తమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి..

### ఒకే రోజు ఏడు వాహనాలపై శ్రీవారి దర్శనం



**తిరుమల :** రథ సప్తమి వేడుకల సందర్భంగా తిరుమలలో ఏర్పాట్లు పూర్తి చేశారు. టీటీడీకి అనుబంధంగా ఉన్న ఆలయాల్లోనూ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు. తిరుమలలో స్వామి వారితో అమ్మవార్లు సప్త వాహనాలపై ఊరేగి భక్తులకు దర్శనమివ్వనున్నారు. సూర్యప్రభ వాహనం, హంస వాహనం, అశ్వ వాహనం, గరుడ వాహనం, చిన్న శేష వాహనం, చంద్రప్రభ వాహనం, గజ వాహన సేవలను నిర్వహించనున్నామని వివరించారు.తిరుపతిలోని శ్రీ కోదండ రామాలయం, శ్రీనివాస మంగాపురంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం, చంద్రగిరిలోని కోదండరామ స్వామి వారి దేవాలయంలోనూ,
శ్రీ సూర్యనారాయణ స్వామి ఆల యం రథసప్తమి వేడుకలను ప్రతి సంవత్సరం మాదిరిగా ఘనంగా నిర్వహించనున్నామని తెలి పారు. వేడుకల సందర్భంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం ఉంటుందని, వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలు రద్దు చేశామని అధికారులు పేర్కొన్నారు.

## తిరుపతి జూపార్క్‌లో విషాదం..

### వ్యక్తిని చంపేసిన సింహం



**తిరుపతి :**తిరుపతి జూపార్క్‌లో విషాదం చోటు చేసుకుంది. శ్రీ వేంకటేశ్వర జులాజికల్ పార్క్ సందర్శనకు వెళ్లిన ఓ వ్యక్తి మద్యం మైకంలో లయన్ ఎన్‌క్లోజర్‌లోకి చొరబడ్డాడు. సెల్ఫీ కోసం వెళ్లగా అతడిపై సింహం దాడి చేయడంతో వెంటనే అతడు చెట్లుపైకి ఎక్కాడు. చెట్టుపైకి ఎక్కిన అతడు ప్రమాదవశాత్తు కింద పడడంతో అతడిపై సింహం దాడి చేసి చంపివేసింది. గమనించిన జూ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. సింహం దాడిలో చనిపోయిన వ్యక్తి రాజస్థాన్‌కు చెందిన ప్రహ్లాద్ గజ్జర్‌గా గుర్తించారు.

## ఎన్డీయేలో చేరికపై ఫరూక్ అబ్దుల్లా సంకేతాలు



**న్యూఢిల్లీ :**విపక్ష ఇండియా కూటమి నుంచి ఒక్కొక్క పార్టీ, కీలక నేతలు దూరమవుతున్న క్రమంలో మరో పరిణామం చోటుచేసుకుంది. నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్, జమ్ము కశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా ఎన్డీయేలో చేరికపై విస్పష్ట సంకేతాలు పంపారు. ఎన్డీయేలో మళ్లీ నేషనల్ కాన్ఫరెన్స్ చేరిక అవకాశాలను ఆయన తోసిపుచ్చలేదు. దీంతో విపక్ష ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ తగిలింది. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరి పోరుకు సిద్ధమని ఫరూక్ అబ్దుల్లా గురువారం స్పష్టం చేశారు.
భవిష్యత్‌లో తమ పార్టీ బీజేపీ నేతృత్వ ంలోని ఎన్డీయే కూటమిలో చేరుతుందనే సంకేతాలు పంపారు.నేషనల్ కాన్ఫరెన్స్ అన్ని నియో జకవర్గాల్లో ఒంటరిగా పోటీ చేస్తుందని, ఏ రాజకీయ పార్టీలతోనూ జట్టు కట్టదని అన్నారు. ఎన్డీయే కూటమిలో చేరే అవకాశాలను ఫరూక్ అబ్దుల్లా తోసిపుచ్చలేదు. అటల్ బిహారి వాజ్ ‌ఎయి హయాంలో నేషనల్ కాన్ఫరెన్స్ ఎన్డీయే భాగస్వామ్య పక్షంగా వ్యవహరించింది.విపక్ష ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలతో సీట్ల సర్దుబాటు చర్చలు విఫలమయ్యాయని అన్నా రు. ఇండియా కూటమి, నేషనల్ కాన్ఫరెన్స్ మధ్య గత నెల రోజులుగా విభేదాలు తలెత్తు తు న్నాయి. సీట్ల సర్దుబాటును సత్వరమే కొలిక్కి తీసుకురాకుంటే కొన్ని విపక్ష పార్టీలు వేరు కుంపటి పెట్టుకునే అవకాశలున్నాయని గతంలో జమ్ము కశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ఇక ఇటీవల జమ్ము ప్రాంతంలో పలువురు నేషనల్ కాన్ఫరెన్స్ నేతలు బీజేపీలో చేరారు.

## రాజీవ్ గాంధీ పట్ల మాకు గౌరవం ఉంది కానీ..

### : దేశపతి శ్రీనివాస్



**హైదరాబాద్ :** మాకు రాజీవ్ గాంధీ పట్ల మాకు గౌరవం ఉంది. దేశం కోసం అయినా చేసిన సేవలు పట్ల సదాభిప్రాయం ఉందని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. సచి వాలయం ప్రాంగణం రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం నిర్ణయం తీసు కోవడంపై ఆయన స్పందించారు. ఈ మేరక శాస నమండలిలో ఆయన మాట్లాడారు.
జాతీయ నాయ కుల పేర్లు అనేక వాటికి పెట్టుకున్నాం. ఇప్పటికే రాజీవ్ గాంధీ పేరు ఎయిర్‌పోర్ట్‌కి పెట్టు కున్నాం. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాల్సిన చోట ఈ విగ్రహం పెట్టడం సరైంది కాదన్నారు. కానీ, తెలంగాణ తల్లి తెలంగాణకు అత్యంత ముఖ్యం. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని ప్రభుత్వం గౌరవించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

## ఎన్డీయే కూటమిలో చేరిన తర్వాత తొలిసారి ఎదురుపడిన నితీశ్, లాలూ.. ఎలా స్పందించారంటే?



**పాట్నా:** బీహార్ సీఎం నితీశ్ కుమార్ ఎన్డీయే కూటమితో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత తొలిసారి ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఎదురుపడ్డారు. రాజ్యసభ స్థానానికి ఆర్జేడీ అభ్యర్థుల నామినేషన్ కోసం భార్య రబ్రీ దేవి, కుమారుడు తేజస్వీ యా దవ్‌తో కలిసి లాలూ ప్రసాద్ యా దవ్ గురువారం అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి నుంచి వెళ్తున్న సీఎం నితీశ్ కుమార్ ఆయనకు తారసపడ్డారు. దీంతో నితీశ్ నవ్వుతూ లాలూ వద్దకు వెళ్లి ఆయన భుజాన్ని తట్టి పలకరించారు. పక్కన ఉన్న తేజస్వీ యాదవ్‌ను కూడా పలకరించారు. లాలూ భార్య రబ్రీదేవికి కూడా నితీశ్ మర్యాద పూర్వకంగా నమస్కరించారు. అనంతరం కారులో అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే లాలూ, నితీశ్ ఎదురుపడిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.కాగా, లాలూ ప్రసాద్ యాదవ్ తన ఇద్దరు కుమారులు తేజస్వీ యాదవ్, తేజ్ ప్రతాప్ యాదవ్, భార్య రబ్రీ దేవితో కలిసి అనంతరం నామినేషన్ గదిలోకి వెళ్లారు. దీనికి ముందు బీహార్ అసెంబ్లీకి కొత్తగా ఎన్నికైన స్పీకర్ నంద్ కిషోర్ యాదవ్‌కు లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవి అభినందనలు తెలిపారు.

# పోటీ నుంచి టీడీపీ ఔట్.. 41 ఏళ్ల తరువాత

## రాజ్యసభలో సభ్యులు లేని పార్టీగా అవతారం

**అమరావతి :** ఎన్నికల నామినేషన్ల గడువు ముగియడంతో రాజ్యసభ టీడీపీ సభ్యులు లేని పార్టీగా గుర్తింపు పొందనుంది . 41 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో రాజ్యసభలో టీడీపీ నాయకులు సభ్యులుగా ఎన్నికవుతూ వచ్చారు. అయితే ఈసారి మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితి ఎదురవడం ఇదే తొలిసారి .ఏపీలో ఉన్న ముగ్గురు రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్ర (టీడీపీ) , బీజేపీ సభ్యుడు సీఎం రమేశ్ వైఎస్సార్ సీపీ సభ్యుడు వేమిరెడ్డిల పదవి కాలం ఏప్రిల్ 2న ముగియనుంది.
ఈ సందర్భంగా ఖాళీ కానున్న పోస్టులను ఎన్నికల ద్వారా భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో భాగంగా నామినేషన్ల గడువు గురువారం ముగిసింది.చివరిరోజు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులుగా గొల్ల బాబూరావు, వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథరెడ్డి ముగ్గురు మాత్రమే నామినేషన్లు వేయగా వీరంతా ఏకగ్రీవం కానున్నారు. అసెంబ్లీలో రాజ్యసభ ఎన్నికకు కావల్సిన సంఖ్యాబలం లేకపోవడంతో పోటి నుంచి తప్పుకోవడం వల్ల వైసీపీ అభ్యర్థుల ఎన్నిక ఇక లాంఛనమే. ఈ మూడు స్థానాలతో వైఎస్సార్ రాజ్యసభ సభ్యుల సంఖ్య 8 నుంచి 11కు చేరనుంది.



# యువతిని జంతువు మాదిరిగా

## రోడ్డుపై తీసుకెళ్లిన మహిళ..

## వీడియో వైరల్

**ముంబై:** ఒక యువతిని జంతువు మాదిరిగా రోడ్డుపై నడిపించి మరో మహిళ తీసుకెళ్లింది. ఆ యువతి మెడకు ఉన్న బెల్ట్‌ను చేతిలో పట్టుకుని లాక్కెల్లింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. మీరా-భయందర్ ప్రాంతంలోని రద్దీ రోడ్డు పక్కగా ఒక మహిళను మరో మహిళ కుక్క మాదిరిగా తీసుకెళ్లింది. గొలుసు మాదిరిగా మెడలో బెల్ట్ ధరించిన ఆ మహిళ కాళ్లు, చేతులతో జంతువు మాదిరిగా నడిచింది. స్థానికులు ఇది చూసి షాక్ అయ్యారు. మరి కొందరు వారిద్దరినీ నిర్లక్ష్యంగా చూశారు. సోషల్ మీడియాలో రీల్ కోసమా లేక జంతు హింసపై అవగాహన కల్పించేందుకు ఆ మహిళలు ఇలా చేశారా?
అని కొందరు చర్చించుకున్నారు.కాగా, ఆ సమయంలో అక్కడ ఉన్న కొందరు తమ మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో నెటిజన్లు భిన్నంగా స్పందించారు. ముంబైకి ఏమైందని ఒకరు ప్రశ్నించారు. సోషల్ మీడియాలో వైరల్ కోసం ఇంతగా దిగజారిపోయారా? అని మరొకరు విమర్శించారు. ఆ ఇద్దరు మహిళలపై



పోలీసులు చర్యలు తీసుకోవాలని మరి కొందరు డిమాండ్ చేశారు.

# వీసా, మాస్టర్‌కార్డ్‌కు షాక్..!

## చెల్లింపులు నిలిపివేయాలని ఆదేశించిన ఆర్‌బీఐ..!


**హైదరాబాద్ :** బ్యాంకులు, ఆన్‌లైన్ పేమెంట్ సంస్థలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కఠిన చర్యలు తీసుకుంటున్నది. నిబంధనల ఉల్లంఘనపై కొరఢా ఝుళిపిస్తున్నది. అదే సమయంలో లావాదేవీలు జరుపకుండా ఆంక్షలు విధిస్తున్నది. రూల్స్ పాటించిన బ్యాంకులకు జరిమానాలు విధిస్తున్నది. ఇటీవల పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్‌బీఐ చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. మార్చి ఒకటి నుంచి డిపాజిట్ల సేకరణ, టాపప్ సర్వీసెస్ తదితర సేవలను నిలిపివే యాలని ఆదేశించింది. తాజాగా ప్రముఖ చెల్లింపు గేట్ సంస్థలైన వీసా, మాస్టర్‌కార్డ్‌లకు రిజర్వ్ షాక్ ఇచ్చింది.కమర్షియల్ కార్డులను ఉపయోగించి విక్రేతలకు చెల్లింపులు చేయకుండా చర్యలు చేపట్టింది. అయితే, ఎందుకు నిషేధం విధించదన్న దానిపై స్పష్టత రావాల్సి ఉన్నది. సమాచారం మేరకు కేవైసీ లేని వ్యాపారులకు ఆయా కార్డుల ద్వారా చెల్లింపులు జరుగుతున్నట్లుగా ఆర్‌బీ ఐ గుర్తించింది. అయితే, కేవైసీ చేయకుండా లావాదేవీలు జరుపుతుండడంతో ఆర్‌బీఐ చర్యలు చేపడుతున్నది.




వాస్తవానికి క్రెడ్, పేటీఎం, నోబ్రోకర్ తదితర యాప్‌లు వినియోగదారులు కార్డుల ద్వారా చెల్లింపులు చేసేందుకు అనుమతిస్తుంటాయి.సాధారణ వ్యాపార సంస్థలు నెట్ బ్యాంకింగ్, ఆర్టీజీఎస్, బల్క్ ట్రాన్స్‌ఫర్ ద్వారా చెల్లింపులు జరుపుతుంటాయి. కార్డుల ద్వారా విక్రేతలకు చెల్లింపులు చేసే ప్రక్రియను అభివృద్ధి చేసిన ఫిన్‌టెక్, కార్డ్ నెట్‌వర్క్‌లు తప్ప.. ఈ రంగంలో కార్డు చెల్లింపులు సాధారణంగా ఉపయోగి ంచడానికి అవకాశం ఉండదు. ఈ సంద ర్భంగా నోటీసు అందుకున్న ఫిన్‌టెక్ స్టార్టప్ వ్యవస్థాపకుడు మాట్లాడుతూ.. కమర్షియల్ కార్డుల ద్వా రా చెల్లింపులను నిలిపివేయాలని ఆర్‌బీఐ కోరిందన్నారు.కార్డ్ నెట్‌వర్క్‌లు ఆమోదం లేకు ండా పని చేస్తున్నాయని.. ఫిన్‌టెక్‌లు, కార్డ్ నెట్‌వర్క్‌లు వ్యాపార విక్రేతలకు కార్డ్ చెల్లింపులు చేసే ప్రక్రియను సృష్టించే వరకు కార్డ్ చెల్లింపులు ఉపయోగించబడవని.. కొన్ని కార్డ్ నెట్‌వర్క్‌లు ఆర్‌బీఐ నుంచి చెల్లింపు అగ్రిగేటర్ లైసెన్స్ కోసం సూత్రప్రాయంగా ఆమోదం పొందని కంపెనీలతో పని చేస్తున్నాయన్నారు. ఆర్‌బీఐ నిర్ణయం నేపథ్యంలో ఇంటి అద్దెలు, ట్యూషన్ ఫీజుల చెల్లింపులు నిలిచిపోయే అవకాశం ఉన్నది. ప్రస్తుతం అనేక ఫిన్‌టెక్ కంపెనీలు ట్యూషన్ ఫీజులు, అద్దెను చెల్లించేందుకు అనుమతిస్తున్న విషయం తెలిసిందే.

# ఎలక్టోరల్ బాండ్ పథకంపై 'సుప్రీం' బ్యాన్..!

## ప్రజాస్వామ్యానికి ఆశాకిరణమన్న కపిల్ సిబల్



**న్యూఢిల్లీ :**ఎలక్టోరల్ బాండ్ పథకం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కీలక తీర్పును వెలువరించింది. సర్వో న్నత న్యాయస్థానం తీర్పుపై ప్రతిపక్ష నేతలు సంతోషం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు నిర్ణయం ప్రజాస్వామ్యానికి, దేశ పౌరులకు ఆశాకిరణమని రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ అన్నారు. బీజేపీని సంపన్నం చేసేందుకు ఈ పథకాన్ని తీసుకువచ్చారని విమర్శించారు. అయితే, ఎలక్టోరల్ బాండ్ స్కీమ్‌లో గత కొన్నేళ్లలోనే బీజేపీకి ఐదు నుంచి ఆరువేల కోట్ల విరాళాలు వచ్చా యి. వేలకోట్లలో విరా ళాలుంటే రాజకీయ పార్టీ మౌలిక సదుపా యాలను సృష్టించు కోవచ్చ న్నారు .లదేశ వ్యాప్త ంగామన సొంత కమ్యూ ్యనికేషన్ నెట్‌వర్క్‌ని సృష్టించు కోవచ్చన్నారు. ఈ నిధులతో ఎవరికి ఎలాంటి ప్రయోజనం చేకూరిందో తెలిసిపో తుందన్నారు. పెద్ద మొత్త ంలో ఎలాంటి ప్రయోజనం లేకుండా ఖర్చు చేయరని.. ఎవరూ డబ్బులు ఇవ్వరన్నారు. ఎలక్టోరల్ బాండ్లలో రూ.10-15లక్షలు ఇవ్వరని.. కోట్లలోనే ఉంటుందన్నారు. రాజకీయ పార్టీకి రూ.5వేలకోట్ల నిధులు ఇస్తున్నారంటే ధనికులు మాత్రమే ఫండింగ్ చేశారని.. వారి ఎంతోకొంత ప్రతిఫలంగా ఉంటాయని ఊహించవచ్చన్నారు. సుప్రీ ంకోర్టు తీర్పుతో ప్రజా స్వామ్యంలో అందరికీ సమాన హక్కులు వస్తా యన్నారు. స్కామ్ ఎక్కడ ఉందో ప్రధాని చెబుతూనే ఉన్నారని.. అయితే మోదీ ఎక్కడున్నారో ఆయన కళ్ల ముందే స్కామ్ జరుగుతుందని.. ఇది ప్రభుత్వ మోసమని విమ ర్శించారు.

## ఓపెనర్‌గా మూడో సెంచరీ..
## కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్న రోహిత్




తొలి రెండుటెస్టుల్లో భారీ స్కోర్ చేయ లేకపోయిన కెప్టెన్ రోహిత్ శర్మ(105 నాటౌట్ 162 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సర్లు) మూడో టెస్టులో సెంచరీ సాధించాడు. ఒత్తిడిలోనూ కీలక ఇన్నింగ్స్ ఆడిన హిట్‌మ్యాన్ శతకంతో జట్టును పటిష్ట స్థితిలో నిలిపాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో 11వ సెంచరీ ఖాతాలో వేసుకు న్నాడు.టీ సెషన్ తర్వాత రెహాన్ అహ్మద్ బౌలింగ్‌లో రెండు రన్స్ తీసిన రోహిత్ వంద పూర్తి చేసుకున్నాడు. దాంతో ఓపెనర్‌గా మూడో సెంచరీ బాదిన నాలుగో భారత క్రికెటర్‌గా రోహిత్ రికార్డు సృష్టించాడు. అతడి కంటే ముందు విజయ్ మర్చంట్ మురళీ విజయ్, కేఎల్ రాహుల్ ఈ ఫీట్ సాధించారు.విధ్వంసక ఆటకు మారుపేరైన రోహిత్.. రాజ్‌కోట్ టెస్టులో మరో విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. 33 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన జట్టును రవీంద్ర జడేజా(68)తో కలి సి ఆదుకున్నాడు. లంచ్ తర్వాత బంతి ఎక్కువగా టర్న్ కాకపోవడంతో ఇద్దరూ దూకుడుగా ఆడారు. నాలుగో వికెట్‌కు 152 పరుగులు జోడించారు. విశేషం ఏంటంటే.. ఈ సిరీస్‌లో ఒక సెషన్‌లో భారత జట్టు ఒక్క వికెట్ కూడా కోల్పోకపోవడం ఇదే మొదటిసారి. జడేజా, రోహిత్ జోరుతో టీమిండియా టీ బ్రేక్ సమయానికి మూడు వికెట్ల 185 పరుగులు చేసింది.

## సెంచరీకి చేరువైన హిట్‌మ్యాన్..
## జడ్డూ ఫిఫ్టీ.. పటిష్ట స్థితిలో టీమిండియా



ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో భారత కెప్టెన్ రోహిత్ శర్మ(97 నాటౌట్) సెంచరీకి చేరువయ్యాడు. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన హిట్‌మ్యాన్ జట్టును పటిష్ట స్థితిలో నిలి పాడు. మరో ఎండ్‌లో క్రీజులో పాతు కుపోయిన రవీంద్ర జడేజా(68 నాటౌట్) అర్ధ సెంచరీ బాదాడు. లంచ్ తర్వాత బంతి ఎక్కువగా టర్న్ కాకపోవడంతో ఇద్దరూ దూకుడుగా ఆడారు.రోహిత్, జడేజా నాలుగో వికెట్‌కు 152 పరుగులు జోడించారు. విశేషం ఏంటంటే.. ఈ సిరీస్‌లో ఒక సెషన్‌లో భారత జట్టు ఒక్క వికెట్ కూడా కోల్పోకపోవడం ఇదే మొదటిసారి. జడేజా, రోహిత్ జోరుతో టీమిండియా టీ బ్రేక్ సమయానికి మూడు వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసింది.టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న భారత్ ఒకదశలో 33 పరగులకే 3 వికెట్లు కోల్పోయింది.మార్క్‌వుడ్, హర్లే విజృంభణతో యశస్వీ జైస్వాల్(10), శుభ్‌మన్ గిల్(0), రజత్ పాటిదార్(5)లు స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. దాంతో, ఇక రోహిత్ సేన 150 లోపే ఆలౌటవ్వడం పక్కా అనిపించింది. కానీ, అరంగేట్రం కుర్రాళ్లు సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జెరెల్ కంటే జడేజాను ముందు పంపడం భారత్‌కు కలిసొచ్చింద.క్రీజులోకి వచ్చిన జడ్డూ రోహిత్‌కు చక్కని సహకారం అందించాడు. దాంతో, అప్పటివరకూ డిఫెన్స్‌ను ఆశ్రయించిన హిట్‌మ్యాన్ స్వేచ్ఛగా షాట్లు ఆడాడు. వీళ్లిద్దరూ ఇంగ్లండ్ బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తూ సోర్ బోర్డును పరుగులు పెట్టించారు. దాంతో, లంచ్ సమయానికి భారత్ 93 రన్స్ కొట్టింది.

## ఖతార్ ఓపెన్ నుంచి వైదొలిగిన నాదల్..
## ఫ్రెంచ్ ఓపెన్‌లో ఆడుతాడా?



కెరీర్ చరమాంకంలో ఉన్న టెన్నిస్ స్టార్ రఫెల్ నాదల్ మరింత ఆలస్యంగా కోర్టులో అడుగు ఎట్టనున్నాడు. కండరాల గాయం తిరగబెట్టడంతో స్వదేశంలో చికిత్స తీసుకుంటున్న నాదల్ తాజాగా ఖతార్ ఓపెన్ నుంచి వైదొలిగాడు. పూర్తిగా కోలుకోకపోడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు రఫా చెప్పాడు.ఈ స్పెం యన్ బుల్ ఈ ఏడాది జరిగే ప్యారిస్ ఒలింపిక్స్, ఫ్రెంచ్ ఓపెన్ లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలుస్తోంది. మార్చిలో కార్లోస్ అల్కరాజ్‌తో జరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌తో నాదల్ కోర్టులో అడుగుపెడతాడని సమాచారం. అంతేకాదు ఇండియన్ వెల్స్, క్యాలిఫోర్నియాలో జరిగే మాస్టర్స్ 1000 టోర్నమెంట్‌లోనూ రఫా ఆడే అవకాశం ఉంది.రఫెల్ నాదల్'లాస్ వేగాస్‌లో జరుగబోయే ఎగ్జిబిషన్ మ్యాచ్ కోసంప్రాక్టీస్ చేస్తున్నా. అనంతరం ఇండియన్ వెల్స్ టోర్నీలోనూ పాల్గొంటాను. అయితే.. నా దృష్టంతా రొలాండ్ గరోస్ మీదే ఉంది. అంతేకాదు ప్యారిస్ ఒలింపిక్స్‌లోనూ ఆడాలని అనుకుంటున్నా. అలాగని ఇప్పుడే కన్ఫమ్ చేయలేను. కానీ, ఈ రెండు మెగా టోర్నీల్లో ఆడుతాననే నమ్మకం నాకుంది' అని నాదల్ సోషల్ మీడియా పోస్ట్‌లో వెల్లడించాడు. దోహా వేదికగా ఖతార్ ఓపెన్ ఫిబ్రవరి 19 నుంచి జరుగనుంది.టెన్నిస్ దిగ్గజాల్లో ఒకడైన నాదల్‌కు గాయాలు కొత్త కాదు. కెరీర్‌లో చాలాసార్లు అతడు మోకాలి గాయంతో ఆటకు దూరమయ్యాడు. ఆ తర్వాత కోర్టులో అడుగుపెట్టి ట్రోఫీలు కొల్లగొట్టాడు. మట్టి కోటమహరాజుగా పేరొందిన నాదల్.. రోజర్ ఫెదరర్, నొవాక్ జకోవిచ్‌ల నుంచి గట్టి పోటీ ఎదురైనా రికార్డు స్థాయిలో 22 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గాడు.అయితే 2023లో మొదలైన తొడ కండరాల నొప్పి మాత్రం రఫా కెరీర్‌ను ప్రశ్నార్ధకం చేసింది. దాంతో, జకోవిచ్‌కు పోటీనిచ్చే ప్రత్యర్థి కరువయ్యాడు. నిరుడు జకో ఆస్ట్రేలియన్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్ టైటిళ్లు గెలిచి.. 24 గ్రాండ్‌స్లామ్స్‌తో చరిత్ర సృష్టించాడు.

## బెడింగమ్ సూపర్ సెంచరీ..
## న్యూజిలాండ్‌ను ఊరిస్తున్న టార్గెట్



స్వదేశంలో దక్షిణాఫ్రికా జరుగుతున్న రెండో టెస్టులో న్యూజిలాండ్ విజయం ఊరిస్తోంది. సఫారీ జట్టు నిర్దేశించిన 267 పరుగుల ఛేదనలో కివీస్ ఓపెనర్లు ధాటిగా ఆడారు. దాంతో, మూడో రోజు ఆట ముగిసే సరికి వికెట్ నష్టానికి 40 పరుగులు చేసిన టిమ్ సౌథీ సేన మరో 227 రన్స్ కొడితే సిరీస్‌ను ఎగరే సుకు పోతుంది.మూడో రోజు కివీస్ పేసర్ల ధాటికి దక్షిణాఫ్రికా 235 రన్స్‌కే ఆలౌటయ్యింది. విల్ ఓ రూర్కే ఐదు వికెట్లు తీసినప్పటికీ.. యంగ్‌స్టర్ డేవిడ్ బడింగ్‌హమ్(110) శతకంతో చెలరేగడంతో సఫారీ జట్టు ఆ మాత్రం స్కోర్ చేయగలిగింది.అనంతరం ఇన్నింగ్స్ ఆరంభించిన న్యూజిలాండ్‌కు ఓపెనర్లు టామ్ లాథమ్(21 నాటౌట్), డెవాన్ కాన్వే(17)లు శుభారంభం ఇచ్చారు. ఆఖరి బంతికి డెవాన్ కాన్వే(17)ను ఔట్ చేసి దక్షిణాఫ్రికాకు బ్రేక్ ఇచ్చాడు. దాంతో, కివీస్ మూడో రోజు ఆట ముగిసే సరికి వికెట్ నష్టానికి 40 రన్స్ చేసింది. కివీస్ విజయానికి ఇంకా 227 పరుగులు కావాలి.తొలి టెస్టు సెంచరీ హీరోలు కేన్ విలియమ్సన్, రచిన్ రవీంద్రలు బ్యాటింగ్ రావాల్సి ఉంది. దాంతో ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ గెలుపొందడం పెద్ద కష్టమేమి కాదు. ఒకవేళ దక్షిణాఫ్రికా బౌలర్లు అద్భుతం చేస్తే ఇరుజట్లు 1-1తో సిరీస్ సమం చేసుకుంటాయి.

# వారం రోజుల్లో రెండో సీజన్..
## నెట్స్‌లో చెమటోడ్చుతున్న ముంబై కెప్టెన్

మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ మరో వారం రోజుల్లో షురూ కానుంది. ఫిబ్రవరి 23న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో డబ్ల్యూపీఎల్ ఆరంభ వేడుకలు, అనంతరం తొలి మ్యాచ్ జరుగనుంది. మెగా టోర్నీకి 7 రోజులే ఉండడంతో అన్ని జట్లు ప్రాక్టీస్ వేగం పెంచాయి. నిరుడు ముంబై ఇండియన్స్ చాంపియన్‌గా నిలబెట్టిన హర్మన్‌ప్రీత్ కౌర్ మెగా టోర్నీకి కసరత్తులు ప్రారంభించింది. ఈ ముంబై కెప్టెన్ నెట్స్‌లో చెమటోడ్చుతోంది.ఆమె నెట్స్‌లో బ్యాటింగ్ సాధన చేస్తున్న ఫొటోను ముంబై ఫ్రాంచైజీ ఎక్స్ ఖాతాలో పెట్టింది. తొలి సీజన్‌లో కెప్టెన్‌గా, బ్యాటర్‌గా సత్తా చాటిన హర్మన్‌ప్రీత్ 10 మ్యాచుల్లో 281 రన్స్ కొట్టింది.

అందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.గత సీజన్‌లో మ్యాచ్‌లు అన్నీ ముంబైలో జరగగా ఈ సీజన్‌లో మాత్రం బెంగళూరు, ఢిల్లీ ఆతిథ్యమివ్వనున్నాయి. 20 లీగ్ మ్యాచ్‌లు, రెండు నాకౌట్ మ్యాచ్‌లు (మొత్తం 22)గా సాగే ఈ టోర్నీలో.. తొలి 11 మ్యాచ్‌లు చిన్నస్వామి స్టేడియం వేదికగా జరుగుతాయి. రెండో సీజన్ ఆరంభ మ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరు గనుంది. ఈ సీజన్‌లో ప్రతి రోజూ ఒక్క మ్యాచ్ మాత్రమే నిర్వహించనున్నారు.తొలి సీజన్ ట్రో ఫీతో హర్మన్‌ప్రీత్ కౌర్‌నిరుడు ముంబై వేదికగా జరిగిన ఈ టోర్నీలో.. ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు టైటి్‌లో కోసం పోటీ పడ్డాయి. లీగ్ దశ నుంచి అదరగొట్టిన ముంబై, ఢిల్లీ టైటిల్ పోరులో తల పడ్డా యి. అయితే.. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని ముంబై చాంపియిన్‌గా అవతరించింది.




# రాజకోట్ టెస్టులో సర్ఫరాజ్ ఖాన్ ఎంట్రీ..
## జెర్సీ నెంబర్ 97 ఎందుకు..?

సుమారు రెండేండ్లుగా భారత క్రికెట్ జట్టులోకి రావాలని ఆరాటపడుతున్న ముంబై కుర్రాడు సర్ఫరాజ్ ఖాన్ ఎట్టకేలకు జాతీయ జట్టులో ఎంట్రీ ఇచ్చాడు. స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో భాగంగా.. వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్‌తో పాటు సర్ఫరాజ్ ఖాన్ కూడా అరంగేట్రం చేశాడు. అయితే అతడు తన జెర్సీ నెంబర్‌గా 97ను ఎంచుకున్నాడు. ఇటీవలే దక్షిణాఫ్రికా వేదికగా ముగిసిన ఐసీసీ అండర్ 19 వరల్డ్ కప్‌లో ఆడిన సర్ఫరాజ్ తమ్ముడు ముషీర్ ఖాన్ కూడా ఇదే జెర్సీ నెంబర్ వేసుకున్నాడు. మరి అన్నా తమ్ముల్లిద్దరూ ఒకే జెర్సీ నెంబర్‌ను ఎంచుకోవడానికి కారణమేంటి..?ముంబైలోని మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన సర్ఫరాజ్ ఖాన్‌ను ట్రైన్ చేసింది అతడి తండ్రి నౌషద్ ఖాన్ అన్న విషయం అందరికీ తెలిసిందే. తన ఇద్దరు కొడుకులకు కోచ్‌గా మెంటార్‌గా ఆయనే బాధ్యతలు తీసుకుని జాతీయ జట్లలో ఆడించడంలో ఆయన కృషి మరువలేనిది. ముషీర్‌తో పాటు తాజాగా సర్ఫరాజ్ కూడా 97ను జెర్సీ నెంబర్‌గా ఎంచుకోవడానికి కూడా నౌషదే కారణం. జాతీయ జట్టుతో పాటు ఐపీఎల్‌లో ఆర్సీబీ, ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడే సమయంలో కూడా అతడి జెర్సీ 97గానే ఉంది.9ని హిందీలో 'నౌ' అని అంటాం. 7 ను 'సాత్' అని ఉచ్చరిస్తాం. ఈ రెండింటినీ కలిపి పిలిస్తే 'నౌసాత్' అన్న పదం 'నౌషద్'కు సిమిలర్‌గా ఉంటుంది. తమ తండ్రికి ట్రిబ్యూట్ ఇచ్చేందుకుగాను 97 ను జెర్సీగా ఎంచుకున్నారు. అదీగాక సర్ఫరాజ్ పుట్టిన ఏడాది కూడా 1997లోనే కావడం గమనార్హం.గతంలో రంజీలలో ఆడిన నౌషద్ ఖాన్.. తన ఇద్దరు కొడుకులను క్రికెటర్లను చేసేందుకు చాలా కష్టపడ్డాడు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనా ఆయన అన్నింటినీ అధిగమించి నేడు దేశం మొత్తం ఆ ఇద్దరినీ గుర్తించేలా చేశాడు.




# ప్రాక్టీస్ తర్వాత గుండెపోటు..
## నేలకొరిగిన పాకిస్థాన్ టెన్నిస్ సంచలనం

పాకిస్థాన్ టెన్నిస్ సంచలనం జైనబ్ అలీ నఖ్వీ గుండెపోటుతో మృతి చెందింది. సోమవారం ఆమె తన సొంత ఇంట్లోనే మరణించినట్టు డాక్టర్లు చెప్పారు. 23 ఏండ్ల జైనబ్ ఐటీఎఫ్ టోర్నమెంట్ కోసం ఇస్లామాబాద్‌లోని తమ ఇంటి వద్దనే సిద్ధమవుతోంది. సోమవారం ప్రాక్టీస్ అనంతరం స్నానం చేయడానికి బాత్‌రూమ్‌కి వెళ్లింది. అక్కడే జైనబ్‌కు ఛాతీలో నొప్పి వచ్చింది. దాంతో, ఆమె అక్కడే కుప్పకూలిపోయింది. విషయం తెలిసిన కుటుంబసభ్యులు ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లారు. కానీ, అప్పటికే జైనబ్ గుండెపోటుతో మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. దాంతో, టెన్నిస్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలనుకున్న జైనబ్ జీవితం విషాదంగా ముగిసింది.ఆమె మరణవార్త తెలియగానే బంధువులు, స్నేహితులతో పాటు క్రీడాభిమానులు కన్నీరుమున్నీరయ్యారు. టెన్నిస్‌లో ఉజ్వల భవిష్యత్ ఉన్న జైనబ్ అకాల మరణంతో పాక్ టెన్నిస్ సమాఖ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. త్వరలో ఇస్లామాబాద్‌లో జరిగే ఐటీఎఫ్ 30 టోర్నమెంట్‌కు జైనబ్ పేరు పెట్టాలని నిర్ణయించింది.టెన్నిస్ ప్లేయర్ అయిన తండ్రిని చూస్తూ పెరిగిన జైనబ్ ఆరేండ్ల వయసులోనే రాకెట్ పట్టింది. హార్డ్ కోర్ట్‌లో ఆడడమంటే ఆమెకు ఎంతో ఇష్టం. జూనియర్ స్థాయిలో జైనబ్ ఎక్కువగా సింగిల్స్ మాత్రమే ఆడింది.

పలు జాతీయ, అంతర్జాతీయ టోర్నీలో పాల్గొన్న ఆమె.. ఏటీఎఫ్ అండర్ -14 సూపర్ సిరీస్ టెన్నిస్ చాంపియన్‌షిప్స్ ట్రోఫీ గెలిచింది. ఫైనల్లో భారత్‌కు చెందిన వర్షా దాస్ ఓడించింది. ఆ రోజుతో జైనబ్ పేరు పాకిస్థాన్‌లో మార్మోగి పోయింది. 2022లోనూ ఆమె పాక్ తరఫున జూనియర్ టెన్నిస్ చాంపియన్‌షిప్స్‌లో ఆడింది. అంతేకాదు నిరుడు పాకిస్థాన్ ఎయిర్‌ఫోర్స్‌తో ఒప్పందం చేసుకొని బలూచిస్థాన్‌లో జరిగిన నేషనల్ గేమ్స్‌లో పాల్గొంది.




# దాదాను అధిగమించిన హిట్‌మ్యాన్..
## ఆ జాబితాలో నాలుగో స్థానానికి..

ఎరాజ్‌కోట్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో టీమిండియా సారథి రోహిత్ శర్మ సెంచరీతో మెరిశాడు. గత కొంతకాలంగా టెస్టులలో ఫామ్‌లేమితో సతమతమవుతూ విమర్శలు ఎదుర్కుంటున్న హిట్‌మ్యాన్.. అంతగా అనుభవం లేని బ్యాటర్లతో కలిసి మూడో టెస్టు ఆడుతున్న భారత్‌ను కీలక సమయంలో ఆదుకున్నాడు. రాజ్‌కోట్ టెస్టులో సెంచరీ చేయడం ద్వారా రోహిత్.. టీమిండియా మాజీ సారథి, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ మేజర్ రికార్డును బ్రేక్ చేశాడు. ఆ వివరాలు ఇక్కడ చూద్దాంఅంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత క్రికెటర్లలో రోహిత్.. గంగూలీని అధిగమించాడు. 16 ఏండ్ల కెరీర్‌లో గంగూలీ.. 421 మ్యాచ్‌లలో 18,575 పరుగులు చేయగా తాజాగా హిట్‌మ్యాన్ ఆ రికార్డును బ్రేక్ చేశాడు. రాజ్‌కోట్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో



భాగంగా రెండో సెషన్‌లో 65 పరుగులు పూర్తి చేయగానే అతడు దాదా రికార్డును అధిగమించాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉండగా విరాట్ కోహ్లీ రెండో స్థానంలో ఉన్నాడు. టీమిండియా ప్రస్తుత హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడ్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.ఇంటర్నేషనల్ క్రికెట్‌లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన వీరులు..1. సచిన్ టెండూల్కర్ 782 ఇన్నింగ్స్‌లలో 34,357 పరుగులు2. విరాట్ కోహ్లీ 580 ఇన్నింగ్స్‌లలో 26,7333. రాహుల్ ద్రావిడ్ 599 ఇన్నింగ్స్‌లలో 24,0644. రోహిత్ శర్మ 470 ఇన్నింగ్స్‌లలో 18,600 (రాజ్‌కోట్ టెస్టులో సెంచరీ చేయడానికంటే ముందే)5. సౌరవ్ గంగూలీ 485 ఇన్నిం గ్స్‌లలో 18,575ధోని రికార్డు కూడా..రాజ్‌కోట్ టెస్టులో సెం చరీ చేసిన రోహిత్ ఈ క్రమంలో రెండు సిక్సర్లు బాదడంతో మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోని రికార్డును బ్రేక్ చేశాడు. దీంతో భారత్ తరఫున టెస్టులలో అత్యధిక సిక్సర్లు బాదిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు.

# ఫ్యాన్స్ గెట్ రెడీ.. అదిరిపోయిన 'గాడ్జిల్లా వర్సెస్ కాంగ్' ట్రైలర్




ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో గాడ్జిల్లా చిత్రాలకు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. విజువల్ వండర్ గా తెరకెక్కే ఈ సినిమాలు ప్రపంచవ్యాప్తంగా విడుదలై సంచలన విజయాలను అందుకోవడమే కాదు.. భారీ వసూళ్లను కూడా రాబడుతూ రికార్డ్స్‌ను క్రియేట్ చేస్తుంటాయి. మాన్‌స్టర్ యూనివర్స్‌లో భాగంగా ఇప్పటివరకు ఈ ఫ్రాంచైజీ నుంచి 4 సినిమాలు రాగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ ఫ్రాంచైజ్ నుంచి మరో సినిమా రాబోతుంది.గాడ్జిల్లా కాంగ్: ది న్యూ ఎంపైర్ అంటూ ఈ సినిమా రానుండగా.. ఆడమ్ విన్ గార్డ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రాన్ని లెజెండరీ పిక్చర్స్ నిర్మిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు.

ఇక ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగిన ఈ ట్రైలర్ యూట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది.ఇక ఈ చిత్రంలో రెబెక్కా హాల్, బ్రియాన్ టైరీ హెన్రీ, డాన్ స్టీవెన్స్, కైలీ హాట్ల్, అలెక్స్ ఫెర్న్స్, ఫాలా చెన్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ చిత్రం ఏప్రిల్ 12 2024న ఇంగ్లీష్, తమిళ్, హిందీ, తెలుగు భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.



# ఏనుగు దంతాల స్మగ్లింగ్ అంటూ వస్తున్న అలియా భట్.. ఆసక్తికరంగా 'పోచర్' ట్రైలర్




బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ నిర్మాతగా మారి తెరకెక్కిస్తున్న తాజా వెబ్ సిరీస్ 'పోచర్' . ఈ సిరీస్‌ను ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోతో కలిసి అలియా భట్ నిర్మిస్తుంది. నిమిషా సజయన్, రోషన్ మథ్యూ, దివ్యేంద్ర భట్టాచార్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ వెబ్ సిరీస్‌కు ఎమ్మీ అవార్డు విన్నర్ రిచీ మెహతా దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సిరీస్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. ఫిబ్రవరి 23వ తేదీ నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా హిందీ, తెలుగు,


తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ సిరీస్ నుంచి ట్రైలర్ విడుదల చేశారు.ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. ఏనుగు దంతాల స్మగ్లింగ్‌తో పాటు, అడవుల్లో వన్య ప్రాణులపై దాడుల చేసే వారిపై ఈ సిరీస్ రానుండగా.. వారిని పట్టుకునేందుకు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారులు, %చీ+ూ% కార్మికులు, లోకల్ పోలీసులు ఎం చేశారు అనేది ఈ సిరీస్ కథ అని తెలుస్తుంది. 8 ఎపిసోడ్‌లుగా రానున్న ఈ సిరీస్ . ఫిబ్రవరి 23వ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ ప్రొడక్షన్ సంస్థ క్యూసీ ఎంటర్‌టైన్?మెంట్ ఈ వెబ్ సిరీస్ ను తెరకెక్కిస్తోంది.

# 'సింగం' నుంచి విలన్ ఎంట్రీ.. ఇంట్రెస్టింగ్ గా ఫస్ట్‌లుక్ పోస్టర్.!



బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రోహిత్ శెట్టి సినిమాల్లో 'సింగం' సిరీస్‌కు ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ సిరీస్‌లో తెరకెక్కిన రెండు సినిమాలు కమర్షియల్‌గా భారీ విజయాలు సాధించాయి. ఇక ఇప్పుడు సింగం-3 తెరకెక్కబోతుంది. అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో దీపికా పదుకొనే, టైగర్ ష్రాఫ్, రణ్‌వీర్ సింగ్, కరీనా కపూర్ కీ రోల్స్ పోషిస్తున్నారు. ఇప్పటికే వీరికి సంబంధించిన ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా.. ఫ్యాన్స్‌ను తెగ ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ విలన్ క్యారెక్టర్‌ను రివీల్ చేశారు.ఈ సినిమాలో విలన్‌గా బాలీవుడ్ నటుడు అర్జున్ కపూర్ నటిస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. దీనితో పాటు అర్జున్ కపూర్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్ గమనిస్తే.. అర్జున్ సౌత్ సినిమాలలో కనిపించే విలన్‌లా కనిపిస్తున్నాడు. 12 ఏండ్ల కిందట వచ్చిన సింగం సినిమా బాలీవుడ్‌లో ఎంత పెద్ద హిట్టో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అజయ్ దేవగణ్ హీరోగా నటించిన ఈ సినిమా హిందీ బాక్సాఫీస్ దగ్గర కోట్లు కొల్లగొట్టింది. నిజానికి ఇది సూర్య నటించిన యముడు సినిమాకు రీమేక్. దీనికి కొనసాగింపుగా మూడేళ్లకు సింగం రిటర్న్స్ తెరకెక్కింది. ఇది తొలి పార్టుకు మించి కలెక్షన్‌లు కొల్లగొట్టింది. ఇక అప్పటికే గోల్‌మాల్ సిరీస్‌తో రక్షిత్ శెట్టి-అజయ్ దేవగణ్‌ల కాంబినేషన్ సూపర్ హిట్టు అనిపించుకోగా.. సింగం సిరీస్‌తో తిరుగులేని కాంబినేషన్‌లా క్రేజ్ తెచ్చుకుంది.

# 'తారే జమీన్ పర్'కు సీక్వెల్ స్టార్ట్ చేసిన అమీర్ ఖాన్.. టైటిల్ ఎంటో తెలుసా.?



బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అమీర్ ఖాన్ కొత్త సినిమా అనౌన్స్ చేశాడు. గత ఏడాది 'లాల్ సింగ్ చద్దా' సినిమాతో అమీర్ ఖాన్ ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఎన్నో ఆశలతో రూపొందించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అపజయం పాలవడంతో అమీర్ నిరాశ చెందారు. దీంతో సినిమాలకు విరామం ఇచ్చి కొన్ని రోజులుగా కుటుంబంతో గడుపుతున్నాడు. ఇక చాలా రోజుల గ్యాప్ తర్వాత అమీర్ తన కొత్త ప్రాజెక్ట్ అనౌన్స్ చేశాడు. అమీర్ ఖాన్ మాజీ భార్య కిరణ్ రావు దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం లాపటా లేడీస్ ఈ సినిమా మార్చి 01న ప్రేక్షకులు ముందుకురానుంది. ఈ సందర్భంగా కిరణ్ రావుతో పాటు అమీర్ ఖాన్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడు. ఇక ఈ ప్రమోషన్స్‌లో భాగంగా ఓ రిపోర్టర్ మీ నెక్ట్స్ సినిమా ఎప్పుడని అమీర్ ఖాన్ని అడుగగా.. అమీర్ స్పందిస్తూ..'నేను గత వారం నా కొత్త సినిమా షూటింగ్ ప్రారంభించాను. ఈ చిత్రానికి 'సితారే జమీన్ పర్' అనే టైటిల్ ను ఖరారు చేశారు. ఇది 'తారే జమీన్ పర్' సినిమాకు సీక్వెల్ లాంటిది. ఈ రెండు సినిమాల కథ, పాత్రలు విభిన్నంగా ఉంటాయి. 'తారే జమీన్ పర్' మిమ్మల్ని ఏడిపిస్తుంది. అయితే 'సితారే జమీన్ పర్' సినిమా మిమ్మల్ని నవ్విస్తుంది.

# సినిమాలకు రీ ఎంట్రీ ఇస్తున్న మెగా డాటర్.. షూటింగ్ ప్రారంభం




టాలీవుడ్ మెగా డాటర్ నిహారికసినిమాలకు మళ్లీ రీ ఎంట్రీ ఇస్తోంది. లాంటి బ్లాక్ బస్టర్ కొట్టిన మలయాళ నటుడు షాన్ నిగమ్ కలిసి నిహారిక నటించబోతుంది. షాన్ నిగమ్, కలైయరసన్, నిహారిక, ఐశ్వర్య దత్తా ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న తాజా చిత్రం మద్రాస్ కారన్ ఈ సినిమాకు వాలిమో హన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. తాజాగా ఈ ప్రాజెక్ట్ లాంఛనంగా ప్రారంభమైంది. ప్రేమికుల రోజు సందర్భంగా ఈ చిత్ర షూటింగ్ పూజా కార్యక్రమాలతో మొదలైంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు పాన్‌రామ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలిపారు. వాలి మోహన్ దాస్ మాట్లాడుతూ.. మద్రాస్ కారన్ మంచి యాక్షన్, డ్రామా కథా చిత్రంగా ఉం టుందని చిత్ర షూటింగ్ చైన్నై, మదురై, కొచ్చి ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడించనున్నట్లు దర్శకుడు తెలిపాడు.

# అవుట్ అండ్ అవుట్ ఫన్ ఎంటర్‌టైనర్‌గా 'సుందరం మాస్టర్' ట్రైలర్




టాలీవుడ్ కమెడియన్ వైవా హర్ష కథనాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం సుందరం మాస్టర్ ఈ సినిమాకు కళ్యాణ్ సంతోష్ దర్శకత్వం వహిస్తుండగా.. ఆర్టీ టీమ్ వర్క్స్ బ్యానర్ పై మాస్ మహారాజా రవితేజ నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఈ సినిమా ఫిబ్రవరి 23న ప్రేక్ష కుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు.ఈ సినిమా ట్రైలర్ విషయానికి వస్తే.. ఒక మారుమూల గ్రామంలో అను మా నాస్పదంగా ఏవో సంఘ టనలు జరుగు తుంటాయి. అయితే అవి కనిపెట్టడానికి సుందరం మా స్టర్( ఇంగ్లీష్ టీచర్)గా ఆ గ్రామంలో అడుగుపెడతాడు వైవా హర్ష అయితే గ్రామానికి ఇంగ్లీష్ టీచ ర్‌గా వెళ్లిన సుందరం మా స్టర్‌కు అక్కడ ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయనేది ఈ సినిమా కథ. ఇక ఈ ట్రైలర్ మొత్తం ఫుల్ ఫన్ ఎంటర్‌టైన్‌గా సాగింది.ఈ మూవీలో దివ్య శ్రీపాద ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. రవితేజ టీమ్ వర్క్స్, గోల్డెన్ మీడియా బ్యానర్లపై రవితేజ, సుధీర్‌కుమార్ కుర్రు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, **RNI Title Code: TELTEL12270**, Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com